ప్రజాశక్తి

గురువారం 19 జనవరి 2023 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల



మాట్లాడుతున్న ఎస్పీ మల్లికగర్గ్

కానిస్టేబుల్ పరీక్షలకు
పకడ్బందీ ఏర్పాట్లు

పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ మల్లికగర్గ్

ప్రజాశక్తి-మార్కాపురం

పోలీస్ కానిస్టేబుల్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ మల్లికగర్గ్ పేర్కొన్నారు. ఈ నెల 22వ తేదీ ఆదివారం నిర్వహించనున్న కానిస్టేబుల్ పరీక్షల నిర్వహణ కోసం మార్కాపురం సమీపంలోని దేవరాజుగట్టు వద్దగల కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల, దరిమడుగు సమీపంలోని డాక్టర్ శామ్యూల్ జార్జి ఇంజనీరింగ్ కళాశాలతో పాటు మార్కాపురం పట్టణంలోని శ్రీరెడ్డి మహిళా కళాశాలలను ఎస్పీ మల్లికగర్గ్ బుధవారం పరిశీలించారు. పరీక్షా కేంద్రాలతో పాటు స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించారు. సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. స్ట్రాంగ రూమ్‌లతో పాటు పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్‌భద్రతపై స్థానిక పోలీస్ అధికారులకు సూచనలు చేశారు. అనంతరం మార్కాపురం డిఎస్‌పి కార్యాలయ ప్రాంగణంలో కానిస్టేబుల్ పరీక్షల దృష్ట్యా రీజనల్ కోఆర్డినేటర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికగర్గ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (ఎపిఎస్ఎల్‌పిఆర్‌బి) ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పరీక్ష నిర్వహణలో, స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచిన ప్రశ్నాపత్రాలు, జవాబు పత్రాలు విషయంలో ఎలాంటి తప్పులు దొర్లినా ▶ 2లో

ఎన్టీఆర్ వర్ధంతితో
ఎన్నికలకు సన్నద్ధం.!

- కదిలిన తెలుగుదేశం శ్రేణులు
- ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో భారీస్థాయిలో కార్యక్రమాలు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని తెలుగుదేశం శ్రేణులు జిల్లాలో కదం తొక్కాయి. ఈ మూడేళ్లలో ఎన్నడూ చేయని రీతిలో ఈ సారి ఆయన వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. పలు చోట్ల ర్యాలీలు నిర్వహించారు. జిల్లా కేంద్రంతో పాటు నియోజకవర్గ స్థాయి నుంచి మండలాల్లోనూ తెలుగుదేశం నేతలు కదిలారు. అన్నదానాలు చేశారు. రక్తదానం, ఇతర సాయాల ఇంటివి చేపట్టారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఎమ్మెల్యేలతో పాటు ఇన్‌ఛార్జిలు, మాజీ ఎమ్మెల్యేలు పోటాపోటీగా కార్యక్రమాలు చేపట్టారు.

ఒంగోలులో మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ పట్టణంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. పలు సేవాకార్యక్రమాలు నిర్వహించేందుకు డిజెఆర్ ట్రస్టును కూడా ప్రారంభించారు. అద్దంకి, పర్చూరు ఎమ్మెల్యేలు గొట్టిపాటి రవి కుమార్, ఏలూరి సాంబశివరావులు భారీ ర్యాలీలు, సభలు నిర్వహించారు. కొండపి ఎమ్మెల్యే స్వామి, దామచర్ల సత్య నియోజకవర్గంలో పలు గ్రామాల్లో పర్యటించారు. వర్ధంతి కార్యక్రమాలు చేపట్టారు. కనిగిరిలో ఉగ్ర నరసింహారెడ్డి, గిద్దలూరులో మాజీ ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి, మార్కాపురం, వైపాలెంలో ఇన్‌ఛార్జిలు కందుల నారాయణరెడ్డి, ఎరిక్షన్‌బాబు నియోజకవర్గాల్లో కార్యక్రమాలు చేపట్టారు. దర్శిలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు పలు కార్యక్రమాలు చేపట్టారు. ఇలా జిల్లాఅంతటా తెలుగుదేశం నేతలు భారీగా కదిలారు. ఇటీవల పార్టీ పిలుపుతో బాదుడే బాదుడు, ఇదేం ఖర్మ రాష్ట్రానికి పేరుతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టిన తెలుగుదేశం నేతలు ఇపుడు ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులు జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయి వరకూ కదిలారు. పర్చూరు నియోజకవర్గంలో భారీ ర్యాలీలు చేపట్టారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మోటారుసైకిలుపై ర్యాలీలో పాల్గొన్నారు. కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. ఇక ఈ కార్యక్రమం భారీగా నిర్వహించడం వెనుక రాజకీయ కోణం కనిపిస్తోంది. రానున్న ఎన్నికలకు సన్నద్ధంగా కార్యక్రమాలు కనిపించాయి. ఎమ్మెల్యేలు, ▶ 2లో



ఒంగోలులో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న దామచర్ల

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

కలెక్టర్ విజయకృష్ణన్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో రహదారి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ కోరారు. బుధవారం కలెక్టరేట్‌లోని ఆమె ఛాంబర్‌లో 34వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల కరపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల18వ తేదీ నుంచి 24వ తేదీ వరకు జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలను నిర్వహించాలన్నారు. రవాణా శాఖ అధికారులు ప్రభుత్వం ఇచ్చిన షెడ్యూల్ రోజువారీ కార్యక్రమాలను అమలు చేయాలని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి ఎం చంద్రశేఖర్‌రెడ్డి, మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్లు పి.అంకమ్మరావు, బివి.రంగారావు, ఎన్.ప్రసన్నకుమారి, ఎఒ ఉషా పాల్గొన్నారు.



భద్రతా వారోత్సవాల కరపత్రాలు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్

రిపబ్లిక్ డే విజయవంతానికి కృషి

- శకటాలు, స్టాల్స్ ఏర్పాటు చేయాలి
- అధికారులకు కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

గణతంత్ర దినోత్సవ నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఏఎస్. దినేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. వేడుకలు విజయవంతంగా ఈ నిర్వహించడానికి తీసుకోవలసిన చర్యలపై బుధవారం అన్ని శాఖల అధికారులతో కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేడుకల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా ఇప్పటినుంచే దృష్టి పెట్టాలన్నారు. అతిథులను ఆహ్వానించడంలో ప్రొటోకాల్ ఉల్లంఘించరాదని స్పష్టం చేశారు. సీటింగ్, స్టాల్స్ ఏర్పాటు విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. స్వాతంత్ర్య సమరయోధులను, వారి కుటుంబ సభ్యులను ఈ కార్యక్రమాలను వీక్షించేందుకు తీసుకొచ్చి, అనంతరం వారిని ఇంటికి చేర్చడానికి ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలు, ఆయా శాఖలలో సాధించిన విజయాలను తెలియజేసేలా శకటాలను రూపొందించాలన్నారు. పరేడ్ గ్రౌండ్ ప్రదర్శన అనంతరం శకటాలు నగరంలోనూ ప్రదర్శించేలా ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలలో జిల్లాలోని దూరప్రాంత విద్యార్థులు కూడా పాల్గొనేలా చూడాలని సూచించారు. ఈ వేడుకలను తిలకించేందుకు ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు విద్యాసంస్థలలోని విద్యార్థులను కూడా ఆహ్వానించాలని ఆదేశించారు. వీక్షకులకు, పాల్గొన్న వారికి తాగునీరు, స్నాక్స్ సరఫరా చేయడంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలు మొదలుకొని కలెక్టరేట్ వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో సంయుక్త కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిషోర్, అదనపు ఎస్‌పి నాగేశ్వరరావు, డిఆర్‌ఒ బి.చినఓబులేసు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

రోడ్డు భద్రతపై అవగాహన పెంచాలి : కలెక్టర్

ప్రజాశక్తి - ఒంగోలు క్రైం

ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన పెంచాలని జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ తెలిపారు. 34వ జాతీయ భద్రతా వారోత్సవాలను కలెక్టరేట్‌లో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు రోడ్డు భద్రత పై అవగాహన పెంచి ప్రమాదాలు తగ్గించేందుకు ప్రతియేటా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రమాదాల నివారణ కోసం వాహనదారులు వాహనం నడిపే సమయంలో ఏకాగ్రతతో ఉండాలన్నారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడపరాదని తెలిపారు. మద్యం తాగి, అతివేగంగా వాహనాలు నడపరాదని తెలిపారు.

కంటి వైద్య పరీక్షలు

రహదారి భద్రతా వారోత్సవాలలో భాగంగా ఉపరవాణా కమిషనర్ కార్యాలయంలో డ్రైవర్లకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌టిఒ అమర్‌నాయక్ మాట్లాడుతూ వాహనాలు నడిపే సమయంలో కంటి చూపు మందగిస్తే ప్రమాదాలు సంభవిస్తాయని తెలిపారు. అందువల్ల ప్రతి ఏడాది కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ వైద్యులు డాక్టర్ ప్రభాకరశాస్త్రి, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ ప్రియ ఆస్పత్రుల వైద్యులు, మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌ప్రభాకర్, సురేంద్ర ప్రసాద్, రామచంద్రరావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు శ్రీనివాసరావు, సుధాకర్, పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ దినేష్ కుమార్

దర్శి : 34వ జాతీయ రహదారి భద్రత వారోత్సవాలను జయప్రదం చేయాలని మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ తెలిపారు. స్థానిక రవాణాశాఖ కార్యాలయం వద్ద 34వ జాతీయ రహదారి భద్రత వారోత్సవాలకు సంబంధించిన బోర్డులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ వర్ధంతితో ఎన్నికలకు సన్నద్ధం

(మొదటిపేజీ తరువాయి)

మాజీ ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జిలు అందరూ ప్రతిష్టాత్మకంగా తీసుకొని సమీకరణలు చేపట్టారు. గ్రామగ్రామాన ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి.. నివాళులర్పించారు. అన్ని నియోజకవర్గాల్లో పసుపు సైన్యంలో కొంత నిస్తేజం కూడా వీడిందనే చర్చ సాగుతోంది. ఎన్నికలకు సిద్ధమవ్వాలని అధినేత చంద్రబాబు ఇటీవల జిల్లా పర్యటనలో నేతలకు హితబోధ చేశారు. ముందస్తు ఎన్నికలకూ సిద్ధమవ్వాలని సూచించారు. దీంతో ముఖ్య నేతలు అందరూ నియోజకవర్గాల్లో భారీ సన్నాహాలతో కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్టీఆర్ వర్ధంతి ఇందుకు వేదికగా మారింది. ఏదేమైనా జిల్లాలో తెలుగుదేశం శ్రేణుల్లో భారీ కదలిక కనిపిస్తోంది. పాలకపక్షంలోనూ తెలుగుదేశం నేతలు చేపట్టిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలపై చర్చ సాగుతుందని సమాచారం.

కానిస్టేబుల్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

(మొదటిపేజీ తరువాయి)

కఠినచర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం మార్కాపురం పట్టణ పోలీస్ స్టేషన్‌లోని స్ట్రాంగ్ రూమ్‌ను, అక్కడ ఏర్పాటుచేసిన సిసి కెమెరా పనితీరును పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద ఆర్మ్‌డ్ గార్డ్‌లను ఏర్పాటు చేసి అప్రమత్తంగా ఉండేలా పర్యవేక్షించాలని స్థానిక పోలీస్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (క్రైమ్) ఎస్.వి.శ్రీధర్‌రావు, మార్కాపురం డిఎస్పీ డాక్టర్ ఎం.కిషోర్‌కుమార్, డిఎస్‌బి డిఎస్‌పి బి.మరియదాసు, మార్కాపురం సిఐ ఎం.భీమానాయక్, మార్కాపురం పట్టణ ఎస్ఐ ఎ.శశికుమార్, మార్కాపురం రూరల్ ఎస్ఐ ఆర్.సుమన్, పెద్దారవీడు ఎస్ఐ పి.రాజేష్, డివిజన్‌లోని పలువురు ఎస్ఐలు పాల్గొన్నారు.

అధిక ఛార్జీలు వసూలు చేస్తే చర్యలు

ప్రజాశక్తి - ఒంగోలు క్రైం

ఈ నెల 22న పోలీస్ కానిస్టేబుల్ ఎంపికకు పరీక్షలు నిర్వహించ నున్నట్లు ట్రాఫిక్ డిఎస్‌పి శ్రీనివాసరావు తెలిపారు. ఆటో డ్రైవర్లతో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ ఒంగోలు నగరంలో సుమారు 15 వేల మంది పరీక్షలు హాజరు కానున్నట్లు తెలిపారు. దూరప్రాంతాల నుంచి అనేక మంది రానున్నట్లు తెలిపారు. వారి అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ఆటో డ్రైవర్లు అధిక ఛార్జీలు వసూలు చేసినట్లు తమ దృష్టికి వస్తే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం

ప్రజాశక్తి-మద్దిపాడు

తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని జిల్లా వ్యవసాయాధికారి ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో రైతుఉత్పత్తి దారుల సమాఖ్య సంఘం సభ్యులు సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ, వైఎస్ఆర్ క్రాంతి పథం ఆధ్వర్యంలో రైతులకు సాంకేతిక పరిజ్ఞానం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడిఒ డేవిడ్, పి. సునీత, ఎఒ రమేష్ బాబు, ఎపిఎం నరేంద్ర కుమార్, డిఆర్‌డిఎ సిబ్బంది, విఎఎలు పాల్గొన్నారు.

ఉపాధి పనులు పరిశీలన

ప్రజాశక్తి-పిసిపల్లి

మండల పరిధిలోని నేరేడుపల్లి గ్రామంలో నిర్వహిస్తున్నఉపాధి హామీ పథకం పనులను జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ శీనారెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా శీనారెడ్డి కూలీలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం ఉపాధి పనులు నిర్వహించాలన్నారు. కూలీలకు రోజువారీ కనీస వేతనం రూ.257 రావాలంటే ప్రభుత్వం ఇచ్చిన కొలతలు ప్రకారం కనీసం 4 గంటలు పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ గడ్డం రాంబాబు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

బాల్యవివాహం నిలిపివేత

ప్రజాశక్తి-పిసిపల్లి

బాల్యవివాహం జరిపినా, ప్రోత్సహించిన సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ నాగేశ్వరరావు హెచ్చరించారు. మండల పరిధిలోని పెద్దచెర్లోపల్లి పంచాయతీ పరిధిలోని విజయనగర కాలనీలో బాల్యవివాహం నిర్వహిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు ఐసిడిఎస్ సూపర్‌వైజర్, స్వయం కృషి సేవాసంస్థ అధ్యక్షుడు షేక్ నాయబ్‌రసూల్, ఎస్ఐ నాగేశ్వరరావు బాలిక గృహానికి వెళ్లి వివాహాన్ని నిలిపివేశారు.. అనంతరం వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. బాల్య వివాహం వల్లే కలిగే కష్టనష్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ ధనలక్ష్మి, సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ జి.వాణిప్రియరెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్త మల్లేశ్వరి, శ్రీలక్ష్మి, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.



కౌన్సిలింగ్ ఇస్తున్న అధికారులు

ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారు : ఉగ్ర

ప్రజాశక్తి-పామూరు

ప్రజలపై అధిక భారాలు మోపుతున్న వైసిపి ప్రభుత్వానికి వచ్చే ఎన్నికలలో ఓటుతో ప్రజలే తగిన బుద్ధి చెప్పుతారని టిడిపి కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని కంబాలదిన్నె గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం బుధవారం నిర్వహించారు. అందులో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, మాజీ జడ్‌పిటిసి బొల్లా మాల్యాద్రిచౌదరి, నాయకులు అడుసుమల్లి ప్రభాకర్, రమణయ్య, కాజారహంతుల్లా, మాలకొండరాయుడు, పాలపర్తి వెంకటేశ్వర్లు, సత్యం, రామారావు పాల్గొన్నారు.



ఇదేం కర్మ మన రాష్ట్రానికిలో మాజీ ఎమ్మెల్యే ఉగ్ర

తొలగించిన కార్మికుడిని విధుల్లోకి తీసుకోవాలని నిరసన

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

విధుల నుంచి తొలగించి స్వచ్ఛభారత్ కార్మికుడిని విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ మండలపరిషత్ కార్యాలయం ఎదుట బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి బి.నరసింహులు మాట్లాడుతూ మండల పరిధిలోని ఆదిమూర్తిపల్లె గ్రామపంచాయతీ పరిధిలో పని చేస్తున్న కె.పుల్లయ్య అనే స్వచ్ఛ భారత్ కార్మికుడిని ఈనెల 1 నుంచి విధులు నుంచి తొలగించినట్లు తెలిపాడు. పుల్లయ్యకు ఎలాంటి నోటీసు ఇవ్వకుండానే పంచాయతీ కార్యదర్శి, సర్పంచి విధుల నుంచి తొలగించినట్లు పేర్కొన్నారు. పుల్లయ్యను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఈనెల 23 నుంచి పుల్లయ్య కుటుంబ సభ్యులతో నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. అనంతరం పుల్లయ్యను విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ ఇఒఆర్‌డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు టి.ఆవులయ్య, కార్మికులు ఎస్‌కె.బాషా, నరసయ్య, నాగయ్య పాల్గొన్నారు.



ఇఒఆర్‌డికి వినతి పత్రం ఇస్తున్న కార్మికులు

సాదాసీదాగా మండల సమావేశం

మద్దిపాడు : జాతీయ రహదారి నుంచి కీర్తిపాడు, రాచవారిపాలెం వెళ్లే రహదారిని తవ్వి రెండేళ్లు దాటిందని, ఇంత వరకూ రోడ్డు నిర్మించలేదని ఈ రహదారిపై ప్రజలు ఎలా రాకపోకలు సాగించాలని వైస్ ఎంపిపి వెంకట్రావు పిఆర్ ఎఇని ప్రశ్నించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి వాకా అరుణ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి భాగ్యలక్ష్మి, తహశీల్దారు నరసింహారావు, ఎంపిడిఒ వై. శ్రీనివాసరావు, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి 3
గురువారం 19 జనవరి 2023

ప్రమాదకరంగా బండరాళ్ల టిప్పర్లు

సూరారెడ్డిపాలెం సమీపంలో పల్టీకొట్టిన టిప్పర్ • తప్పిన పెనుప్రమాదం

ప్రజాశక్తి-టంగుటూరు

జాతీయ రహదారిపై ప్రతిరోజూ వందలాది టిప్పర్లు బండరాళ్లను చీమకుర్తి నుంచి రామాయపట్నం పోర్టుకు తరలిస్తూ ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నాయి. నిబంధనల మేరకు మాత్రమే రాళ్లలోడు టిప్పర్లు జాతీయ రహదారిపై ప్రయాణించాలన్న పోలీస్ అధికారుల హెచ్చరికలను సైతం బేఖాతారు చేస్తూ టిప్పర్ వాహన యజమానులు ఇష్టారీతిన జాతీయ రహదారిపై నడుపుతున్నారు. మండల పరిధిలోని సూరారెడ్డిపాలెం ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై బండరాళ్ల లోడుతో వెళుతున్న టిప్పర్ బుధవారం వేకువజామున పల్టీ కొట్టింది. డ్రైవర్ నిద్ర మత్తులో సడన్ బ్రేక్ వేయడంతో పల్టీ కొట్టినట్లు స్థానికులు చెబుతున్నారు. జాతీయ రహదారి మార్జిన్‌లో ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై టిప్పర్ పల్టీకొట్టి జాతీయ రహదారికి, సూరారెడ్డిపాలెం సర్వీస్ రోడ్డు మధ్యలో ఊగిసలాడుతూ



సూరారెడ్డిపాలెం సమీపంలోని జాతీయ రహదారి ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై పల్టీకొట్టిన బండరాళ్ల సరఫరా టిప్పర్

ప్రమాదకరంగా ఉన్న టిప్పర్‌ను బుధవారం ఉదయం వల్లూరు దళిత కాలనీవాసులు ఆశ్చర్యంగా తిలకించారు. టిప్పర్ ప్రమాదానికి గురికావడంతో ఫ్లై ఓవర్ బ్రిడ్జి పైనుంచి కింద సర్వీస్ రోడ్డుపై బండరాళ్లు అన్నీ చెల్లాచెదురుగా పడిపోయి ఆ ప్రాంతమంతా భయానక వాతావరణాన్ని తలపించింది. ప్రమాదం జరిగిన సమయంలో సర్వీస్ రోడ్డుపై వాహనాలు కానీ, పాదచారులు కానీ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదమే తప్పినట్లయింది. సంఘటనా స్థలాన్ని చూసిన స్థానికులు ఎవరూ ప్రమాదానికి గురి కాలేదని తెలుసుకొని ఊపిరి పీల్చుకున్నారు. ఈ సంఘటనపై టంగుటూరు పోలీస్ స్టేషన్‌లో కూడా ఎలాంటి కేసు నమోదు కాలేదు. భవిష్యత్తులో బండరాళ్ల సరఫరా టిప్పర్లు ప్రమాదానికి గురై ప్రజల ప్రాణాలు బలి కాకముందే పోలీసులు, రవాణా శాఖ, జాతీయ రహదారి అధికారులు సమన్వయంతో బండరాళ్ల సరఫరా చేసే టిప్పర్లు నిబంధనల ప్రకారం జాతీయ రహదారిపై ప్రయాణించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

1066 పనులకు మండల పరిషత్ ఆమోదం

ప్రజాశక్తి-రేపల్లె

2023–24 ఆర్థిక సంవత్సరానికి గాను రేపల్లె మండలంలోని వివిధ గ్రామాల్లో జాతీయ ఉపాధి హామీ కింద గుర్తించిన 1066 పనులను మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రేపల్లె మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ పెనుమాల సుశీల అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఎంపీడీవో కేఎస్ మల్లికార్జున్‌రావు మాట్లాడుతూ ఎన్ఆర్‌జిఎస్ పథకం కింద రేపల్లె మండలంలో 28 గ్రామ పంచాయతీలో 10 66 పనులకు సంబంధించి రూ.8,09,94619 అంచనా విలువతో తయారుచేసి ప్రాజెక్టు డైరెక్టర్ జిల్లా నీటి యాజమాన్య సంస్థ బాపట్ల వారికి పంపినట్లు తెలిపారు. రేపల్లె మండలం తుమ్మల గ్రామ పంచాయతీ పరిధిలోని పిల్లి గొంది నిర్మల్ నగర్‌లో విద్యను అభ్యసిస్తున్న 27 మంది బాల బాలికల కోసం మండల పరిషత్ ఆధ్వర్యంలో నూతన పాఠశాలను స్థాపించేందుకు సమావేశంలో చర్చించి ప్రతిపాదనలు తయారుచేసి ఉన్నతాధికారులకు పంపుతామని ఎంపీడీవో తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. మండలంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు ఆయా శాఖల అధికారులు సమావేశంలో సభ్యులకు వివరించారు. సమావేశంలో కొందరు సర్పంచులు మాట్లాడుతూ గ్రామాలలో తాము చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లులు రావడం లేదని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి సమావేశం ద్వారా తెలియజేయాలని ప్రస్తావించారు. ఈ సమావేశంలో మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు రావు లక్ష్మీ కుమారి, పితా వెంకటేశ్వర్రావు, కో ఆప్షన్ సభ్యుడు షేక్ ఫరీద్, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

సీతయ్య మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి దిగ్భ్రాంతి

ప్రజాశక్తి-కారంచేడు

మండలంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పోతినవారిపాలెం మాజీ సర్పంచ్ పోతిన సీతయ్య (సీతారామాంజనేయులు) మృతి పట్ల తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. తెలుగుదేశం పార్టీ మంచి నాయకున్ని కోల్పోయిందన్నారు. ఆయన మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అన్నారు. గ్రామాభివృద్ధికి సీతయ్య చేసిన కృషిని కొనియాడారు.



సీతయ్య పాడె మోస్తున్న ఎమ్మెల్యే ఏలూరి

అంతిమయాత్రలో పాడె మోసిన ఏలూరి

బుధవారం జరిగిన పోతిన సీతయ్య అంతిమయాత్రలో పర్చూరు శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు ఇన్‌ఛార్జి ఏలూరి సాంబశివరావు స్వయంగా సీతయ్య పాడె మోశారు. చివరి వరకు తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన సీతయ్యకు అశ్రునయనాలతో వీడ్కోలు పలికారు.

ఉపాధిపై దృష్టి సారించాలి: డిఆర్‌డిఏ పీడీ

ప్రజాశక్తి-పర్చూరు: పర్చూరు నియోజకవర్గం పరిధిలోని పర్చూరు, యద్దనపూడి, ఇంకొల్లు, మార్టూరు మండలాల్లోని విఓఏలకు, గ్రామ సంఘాల సహాయకులకు సమీక్షా సమావేశం పర్చూరులో జరిగింది. అద్దంకి నాంచారమ్మ కళ్యాణ మండపంలో జరిగిన సమావేశానికి డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ బొంతా అర్జునరావు ముఖ్య అతిదిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అర్జునరావు మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయటం, జీవనోపాధుల కల్పన, ఆదాయాభివృద్ధి కార్యక్రమాల నిర్వహణపై అవగాహన కల్పించారు. ప్రతి మండలం నుంచి 100 జీవనోపాధులు యూనిట్‌గా నిర్ణయించుకోవాలన్నారు. కార్యక్రమంలో 4 మండలాల ఏపిఎంలు, ఏరియా కోఆర్డినేటర్ అంబేద్కర్, బిపిఎం కె రవికుమార్, సుబ్బారావు, ఏజిఎం స్త్రీనిధి హర్షవర్ధన్ పాల్గొన్నారు. సమావేశానికి లాజరు అధ్యక్షత వహించారు.

జీవనోపాధులపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి అద్దంకి

పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో బుధవారం నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన విఓఏలకు జీవనోపాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఆర్డిఏ వైఎస్సార్ కేపీ ప్రాజెక్టు డైరెక్టర్ బి అర్జున్‌రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జనవరి 26 రిపబ్లిక్ డేకు 5 వాహనాలు ఎస్‌సి, ఎస్‌టిలకు ఇప్పించాలని తెలిపారు. శ్రీనిధి, ఉన్నతి, పిడిఎఫ్, వీఆర్ఎఫ్ రికవరీలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం డిపిఎం రమేష్ మాట్లాడుతూ డిఆర్ డిఎ, వైఎస్సార్ కేపీలో వడ్డీ లేని రుణాలు ఎస్సీ ఎస్టీలకు అందజేస్తున్నామని అన్నారు. ఎస్సీ ఎస్టీలు ఎస్‌హెచ్‌జిలో ఉన్నవారు ఉపయోగించుకోవాలన్నారు. ఏసి కె రవికుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి ఏజీఎం హర్ష, బ్యాంక్ లింకేజీ ఆచారి, ఎఫ్‌పి ఓప పిఎం రామకృష్ణ, డిపిఎం హెచ్‌ఆర్ సుబ్బారావు, ఐదు మండలాల ఏపీఎంలు, సీసీలు శ్రీనిధి మేనేజర్ నాగ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాలు

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

ఇంకొల్లులో గత 10 రోజుల నుంచి జరుగుతున్న ఎన్‌టిఆర్ శత జయంతి ఉత్సవాలు బుధవారంతో ముగిశాయి. పది రోజుల పాటు వినూత్న కార్యక్రమాలను ఇంకొల్లు ప్రజలు తిలకించారు. సంక్రాంతి పండుగను పది రోజులపాటు ఎన్‌టిఆర్ కళా ప్రాంగణంలో జరుపుకున్నారు. ఉత్సవాలను నిర్వహించిన ఒంగోలు ఎన్‌టిఆర్ కళాపరిషత్ అధ్యక్షులు ఈదర హరిబాబును, కొల్లూరి నాయుడమ్మతో పాటు పలువురిని అభినందించారు. ప్రతి ఏటా ఎన్‌టిఆర్ కళా పరిషత్ ఉత్సవాలను ఇంకొల్లులో నిర్వహించాలని ప్రజలు కోరారు. తప్పని సరిగా ఉత్సవాలు ప్రతి ఏటా నిర్వహిస్తామని, ఇంకొల్లు ప్రజల ఆదరణ, సహాయ సహకారాలు మరువలేనివని ఈదర హరిబాబు హామీ ఇచ్చారు. వేదిక ఏర్పాటు చేసి భోజన వసతి కల్పించిన పాఠశాల యాజమాన్యానికి, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. కళాపరిషత్ ద్వారా ఎన్‌టిఆర్ చేసిన సేవా కార్యక్రమాలను భవిష్యత్ తరానికి తెలియచేసేందుకు ఖర్చును వెనకాడకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భవిష్యత్ తరానికి సమాజం పట్ల సేవాభావంతో పాటు దేశభక్తి పెంపొందించేందుకు కళాపరిషత్ అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు. ఎన్‌టిఆర్ వర్ధంతిని పురస్కరించుకొని ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బుధవారం రోజు ఈదుముడి కోలాట సమాజం వారిచే కోలాట ప్రదర్శన నిర్వహించారు. కొప్పెరపాడు జిల్లా పరిషత్ హైస్కూలు విద్యార్థులు కోలాటం నిర్వహించారు. ఇంకొల్లు ఆదర్శ హైస్కూలు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. చిలకలూరిపేట వారు ప్రదర్శించిన ది అమెచ్యూర్ డ్రమెటిక్ అసోసియేషన్ హర్షరుతువు నాటిక ఆకట్టుకుంది. కొప్పోలు పండు క్రియేషన్స్ వారు ప్రదర్శించిన పక్కింటి మొగుడు నాటిక అలరించింది. కోలాటం విద్యార్థులకు ఇంకొల్లు సిఐ వి సూర్యనారాయణ మెమొంటో అందజేసి అభినందించారు.



కోలాటం మాస్టారుకు మెమొంటో అందిస్తున్న సిఐ సూర్యనారాయణ



ఏకపాత్ర ప్రదర్శిస్తున్న జెట్టి వెంకటేశ్వర్లు (స్వామి)

వ్యక్తి మృతి కేసులో
ఆరుగురు నిందితులు అరెస్ట్

ప్రజాశక్తి-కొనకనమిట్ల



మాట్లాడుతున్న సిఐ సుధాకర్‌రావు

ఇరువర్గాల మధ్య ఘర్షణలో ఒకరు మృతి చెందిన కేసుకు సంబంధించి బుధవారం ఆరుగురు నిందితులను అరెస్టు చేసి, పొదిలి కోర్టుకు హాజరు పరిచినట్లు పొదిలి సిఐ సుధాకర్‌రావు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొనకనమిట్ల మండలంలోని కాట్రగుంట పంచాయతీ వెంగళపల్లి ఎస్సీ కాలనీలో ఈ నెల 11వ తేదీన ఇరువర్గాల మధ్య ఘర్షణలో తాళ్లూరి వినోద్‌కు తీవ్ర గాయాలై ఒంగోలు హాస్పటల్లో చికిత్స పొందుతూ మృతి చెందారని తెలిపారు. తాళ్లూరి దేవదానం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు చేసినట్లు తెలిపారు. వాలంటీర్ తాళ్లూరు దేవదానం తాళ్లూరి ప్రకాశంలకు పాతకక్షల నేపథ్యంలో ఈ ఘర్షణ జరిగిందన్నారు. వినోద్ మృతికి కారణమైన మేకల ఎలమంద, మేకల ఏసేబు, గొంగటి దేవసహాయం, గొంగటి ఎస్కేల్, తాళ్లూరు బెన్ని, గొంగటి ప్రభుదాస్‌లను గొట్లగట్టు హెచ్‌పి పెట్రోల్ బంకు వద్ద అరెస్టు చేసి, పొదిలి కోర్టుకు హాజరు పరిచినట్లు ఆయన తెలిపారు. వీరితోపాటు ఎస్ఐ ఫణిభూషణ్, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



కోడి పందెం రాయుళ్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు

కోడి పందెం జూదరుల అరెస్టు

ప్రజాశక్తి-అద్దంకి

కోడిపందాలు వేస్తున్న 8 మంది జూదరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మండలంలోని రెడ్డిపాలెం గ్రామ పరిధిలో బుధవారం ఎస్ఐలు సమందర వలి, ఆర్ ఆదిలక్ష్మి తమ సిబ్బందితో కలిసి కోడిపందాలు వేస్తున్న ప్రాంతాన్ని గుర్తించి జూదరులను ఒక్కసారిగా అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద 16 ద్విచక్ర వాహనాలను, రెండు పందెం కోళ్లను, రూ.11,430 నగదును కూడా స్వాధీనం చేసుకున్నారు.

మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి-రేపల్లె: అక్రమంగా మద్యాన్ని విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మండలంలోని పేటేరు గ్రామంలో బుధవారం ఈ సంఘటన చోటు చేసుకుంది. సెబ్ ఇన్‌ఛార్జ్ సీఐ డి శ్రీనివాసరావు కథనం మేరకు తమకు అందిన సమాచారంతో పేటేరు గ్రామంలో దాడులు నిర్వహించామన్నారు. దాడులలో గ్రామానికి చెందిన మోర్ల ఏడుకొండలు అనే వ్యక్తి మద్యాన్ని అక్రమంగా విక్రయిస్తూ పట్టుబడ్డాడన్నారు. అతని వద్ద నుంచి 20 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎంవిఐ మాధవరావు

రోడ్డు భద్రతా వారోత్సవాలు

ప్రజాశక్తి-మార్కాపురం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 34వ జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు జనవరి 18వ తేదీ నుంచి 24వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు మార్కాపురం మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్ మాధవరావు తెలిపారు. అందులో భాగంగా కొమరోలు మండలంలో రోడ్ల భద్రతపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించి ప్రజలతో ప్రతిజ్ఞ చేయించినట్లు ఆయన పేర్కొన్నారు.

ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి

ఘనంగా వర్ధంతి కార్యక్రమాలు



నాటిక పోటీలకు హాజరైన సినీ హీరో నారా రోహిత్

ముగిసిన నాటిక పోటీలు

ప్రజాశక్తి-యద్దనపూడి

మండలంలోని అనంతవరం గ్రామంలో బుధవారం గుదే సుబ్బరామయ్య, శ్రీనివాసమ్మ కళా ప్రాంగణంలో ఎన్టిఆర్ కళాపరిషత్ వారి ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల పరిషత్ నాటికల పోటీలు ముగిశాయి. నాటికల పోటీలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సినీ హీరో నారా రోహిత్ మాట్లాడుతూ గ్రామాల్లో ఇలాంటి పోటీలు నిర్వహించి కళాకారులను ప్రోత్సహించడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ఈ స్పీడు యుగంలో ప్రదర్శించిన నాటికలను ఓపికగా తిలకించిన ప్రేక్షలను కూడా అభినందించాలని అన్నారు. పోటీలలో గుడి ఎనక నాసామి, వెండి అంచులు, పిపీలికం, గుర్తు తెలియని శవం నాటికలను ప్రదర్శించారు. కార్యక్రమంలో సాయి మాధవ్, నారాయణరావు, జరగుల రామారావు, జి పాండు రంగారావు, ఆర్ శ్రీనివాసరావు, సుబ్బారావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




ఎంపిడిఓకు శుభాకాంక్షలు తెలుపుతున్న కార్యదర్శులు

ఇన్‌ఛార్జి ఎంపిడిఒగా విజయలక్ష్మి

ప్రజాశక్తి-కారంచేడు


కారంచేడు ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా చిన్నగంజాం ఎంపీడీవో విజయలక్ష్మిని నియమించారు. ప్రస్తుతం కారంచేడు ఎంపీడీవోగా పనిచేస్తున్న ఆర్ రమేష్‌బాబు సెలవులో ఉండటం వలన విజయలక్ష్మికి ఎఫ్ఎసిగా ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో విజయలక్ష్మి గురువారం నాడు కారంచేడు ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కారంచేడు మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శులు శ్రీనివాసులు, అంజయ్య, బెనహత్, జయప్రకాష్, సూపరింటెండెంట్ లక్ష్మీనారాయణ ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు.




అన్నంభొట్లవారిపాలెంలో ఎడ్ల యజమానిని సత్కరిస్తున్న భరత్

ఎడ్ల బండలాగుడు పోటీలు

ప్రజాశక్తి-పర్చూరు: ఎడ్లబల ప్రదర్శన పోటీలు చూసేందుకు పెద్దఎత్తున ప్రజలు తరలి రావటంతో పర్చూరు మండలంలోని అన్నంభొట్లవారిపాలెంలోని క్రీడా ప్రాంగణాలు కిటకిటలాడాయి. పోటీలు చివరి దశకు చేరటంతో ప్రజలు పోటెత్తారు. గొట్టిపాటి హనుమంతరావు క్రీడా ప్రాంగణంలో సబ్ జూనియర్స్ విభాగంలో పోటీలు జరిగాయి. తెలుగు రాష్ట్రాల నుంచి 8 జతల కోడెలు పాల్గొన్నాయి. వీటిని పల్నాడు జిల్లా వైసిపి ఇన్‌ఛార్జి గొట్టిపాటి భరత్, జూనియర్ విభాగంలో పోటీలను ప్రారంభించారు. వీరి వెంట దేవరపల్లి ఎత్తిపోతల పథకం అధ్యక్షులు తోకల కృష్ణమోహన్, నిర్వాహక కమిటీ సభ్యులు గోరంట్ల భాస్కర్‌రావు, వంకాయలపాటి వీరయ్య పాల్గొన్నారు. అదే గ్రామంలో గోరంట్ల రత్తయ్య క్రీడా ప్రాంగణంలో బుధవారం సీనియర్స్ విభాగంలో జాక్‌పాట్ పోటీలు జరిగాయి. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల నుంచి 8 జతల కోడెలు పాల్గొన్నాయి. మొదటి స్థానం కోసం అత్యధిక దూరం లాగించేందుకు ఎడ్ల యజమానులు చమటోర్చుతున్నారు. రెండు చోట్ల గురువారంతో ఎడ్ల బండలాగుడు పోటీలు ముగియనున్నాయి.






మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న అద్దంకి శాసనసభ్యుడు గొట్టిపాటి రవికుమార్, మార్టూరులో ఎన్‌టిఆర్‌కు నివాళి అర్పిస్తున్న పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

ప్రజాశక్తి-పంగులూరు

తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టి జాతీయ రాజకీయాలకు సరికొత్త దిశానిర్దేశం చేసిన ఎన్టీఆర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని, అద్దంకి శాసనసభ్యుడు గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 27వ వర్ధంతి సందర్భంగా బుధవారం మండలంలోని బయట మంజూలూరు గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో రవికుమార్ మాట్లాడుతూ, తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటుతోనే తెలుగు ప్రజల జీవితాల్లో సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో పెనుమార్పులు వచ్చాయని అన్నారు. తెలుగుజాతి ప్రయాణాన్ని 1983లో తెలుగుదేశం ప్రభుత్వం ఆవిర్భావం ముందు, తరువాత చూడాల్సిన అవసరం ఉందన్నారు. రెండు రూపాయల కిలో బియ్యం, భూమిశిస్తు రద్దు, సింగిల్ విండో విధానం, పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు, 50 రూపాయలకే రైతులకు హార్స్ పవర్ విద్యుత్తు, మహిళలకు ఆస్తి హక్కు, పేదలకు పక్కాఇళ్ల నిర్మాణం, వృద్ధులకు పింఛన్లు వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు రావూరు రమేష్ బాబు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు, మాజీ జడ్పిటిసి కరి వెంకటసుబ్బారావు, తెలుగు మహిళ అధ్యక్షురాలు మాధవి, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు సరికొండ శ్రీనివాసరాజు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు చింతల సహదేవుడు, కశ్యపురం గ్రామ పార్టీ అధ్యక్షులు దూళిపాళ్ల రాజేష్, మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు జాగర్లమూడి పూర్ణచంద్రరావు, బత్రాజుల సంఘం రాష్ట్ర కన్వీనర్ ప్రసన్నాంజనేయ రాజు, తెలుగుదేశం పార్టీ బాపట్ల జిల్లా సాధికార సమితి కన్వీనర్ తోకచిచ్చు రాధాకృష్ణంరాజు, మండల బీసీ సెల్ అధ్యక్షులు చక్రవరం సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

మార్టూరు రూరల్: తెలుగువారి ఆత్మ గౌరవాన్ని దేశవ్యాప్తంగా చాటి చెప్పిన మహానేత ఎన్టీఆర్ స్ఫూర్తితో రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొస్తామని టిడిపి బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. మార్టూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఏలూరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ అనే మూడు అక్షరాలు ప్రపంచవ్యాప్తంగా ధ్వనించిందన్నారు. పార్టీ స్థాపించిన 9 నెలలలోనే ప్రజాభిమానంతో అధికారంలోకి వచ్చి చరిత్ర సృష్టించిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పార్టీని స్థాపించి, ప్రజల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన మహనీయుడన్నారు. గత మూడు సంవత్సరాలుగా రాష్ట్రంలో కొనసాగుతున్న అరాచక పాలనకు ముగింపు పలకడానికి, రానున్న రోజుల్లో చరిత్ర తిరగ రాసేలా ప్రజా తీర్పు ఉండబోతుందన్నారు. రాష్ట్రంలో మూడున్నరేళ్ల కాలంలో ప్రజలకు ఉపయోగపడే ఏ ఒక్క అభివృద్ధీ జరగలేదన్నారు. కక్ష సాధింపు, మోసపూరిత వైఖరితో పాలన సాగిస్తున్న జగన్ మోహన్‌రెడ్డికి బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.



చీరాలలో ఎన్‌టిఆర్‌కు నివాళి అర్పిస్తున్న ఎంఎం కొండయ్య

కార్యకర్తల్లో జోష్ నింపిన ఏలూరి పర్యటన

దివంగత ఎన్టీఆర్ 27వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రం మార్టూరులో టిడిపి కార్యకర్తలు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏలూరి పాల్గొనడం కార్యకర్తల్లో జోష్ నింపింది. ముందుగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి గజమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడి నుంచి కార్యకర్తలతో కలిసి బైక్ నడుపుతూ మోటార్ సైకిల్‌పై ర్యాలీగా బయలుదేరి మార్టూరులోని వినాయకుడి గుడి వద్ద పూజలు నిర్వహించారు. అక్కడ నుంచి కూరగాయల మార్కెట్‌లో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళలర్పించారు. అనంతరం ర్యాలీగా మార్టూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ టిడిపి నాయకులు నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏలూరి ఆవిష్కరించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సలగల రాజశేఖర్ బాబు, టిడిపి నాయకులు తాటి నాగేశ్వరరావు, తొండెపు ఆదినారాయణ, బండి నాగేశ్వరరావు, కామేపల్లి హరిబాబు, పోపూరి శ్రీనివాసరావు, షేక్ రజాక్, కామినేని జనార్దన్, పర్చూరు మండల అధ్యక్షుడు షేక్ శంషుద్దీన్, బ్రహ్మం, శివరాత్రి శ్రీను, ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

చీరాల: పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి అనేక సంక్షేమ పథకాలను అందరికీ అందుబాటులోకి తీసుకువచ్చిన మహనీయుడు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని టిడిపి నియోజకవర్గం ఇన్‌ఛార్జి ఎంఎం కొండయ్య అన్నారు. మాజీ ముఖ్యమంత్రి, తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ ఇరవై ఏడో వర్ధంతి సందర్భంగా బస్టాండ్ కూడలి వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం అందించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. అనంతరం టీటీడీ కళ్యాణ మండపంలో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు పిలుపుతో లెజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్ నిర్వహించి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాతాని ఉమామహేశ్వరరావు, గంజి పురుషోత్తం, కౌతారపు జనార్ధనరావు, శ్రీనివాస తేజ, డేటా నాగేశ్వరరావు, గుద్దంటి చంద్రమౌళి, కొమ్మనబోయిన రజని, అధిక సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

రేపల్లె: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి వేడుకలు బుధవారం పట్టణ మండల వ్యాప్తంగా ఘనంగా వర్ధంతి వేడుకలు జరిగాయి. పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ ర్యాలీగా ఎన్టీఆర్ విగ్రహం వరకు చేరుకొని విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఏడో వార్డులోని ఏకలవ్య నగర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి పాలాభిషేకం చేశారు. రేపల్లె ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పళ్లు, బ్రెడ్ పంచిపెట్టారు. పట్టణ అధ్యక్షులు పట్టాభి రామారావు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ఎన్నో కార్యక్రమాలు చేసిన ఘనత ఎన్టీఆర్‌దేనని అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు జీవి నాగేశ్వరరావు కమతం శివ, దేవగిరి రంగారావు, చెన్ను నాగమల్లేశ్వరరావు డొక్కు వెంకటేశ్వరరావు, కౌన్సిలర్ అన్నే రామకృష్ణ, తెలుగు మహిళ జిల్లా రాష్ట్ర నాయకులు దున్న జయప్రద, ఎం అరుణ కుమారి, వై శ్రీలక్ష్మి, అంక నాగదేవి, పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

పర్చూరు: పర్చూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ఎన్‌టిఆర్ 27వ వర్ధంతిని జరుపుకున్నారు. టిడిపి పర్చూరు మండల కమిటీ ఆధ్వర్యంలో బొమ్మల సెంటర్‌లోని ఎన్‌టిఆర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు షంషుద్దీన్, శ్రీరాం వెంకటసుబ్బారావు, ఏవి కృష్ణ, హుస్సేన్, శ్రీనివాసరావు, మానం హరిబాబు, కె శివ, ఎం హరిప్రసాద్, వి నిర్మల, ఆకుల దేవి, జి రామకృష్ణ, కోడూరి శేషబ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

ఇంకొల్లు రూరల్: ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు ఇంకొల్లులో ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వర్ధంతి వేడుకలకు మండలం నుంచి పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. కార్యక్రమంలో నాయుడు హనుమంతరావు, వీరగంధం ఆంజనేయులు, గుంజి వెంకట్రావు, పి రామకృష్ణ, మార్కు, షేక్ రఫీ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మేదరమెట్ల: కొరిసపాడు మండలం మేదరమెట్ల గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 27వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 35 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానాన్ని చేశారు. అనంతరం సుమారు మూడు వేల మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జాగర్లమూడి జయకృష్ణ, మేదరమెట్ల శ్రీనివాసరావు, ఆర్ బ్రహ్మయ్య, చెన్నుపాటి హరిబాబు, చైతన్యలతోపాటు మండలంలోని టిడిపి నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

భట్టిప్రోలు: టిడిపి వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ 27వ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. భట్టిప్రోలు, పెదపులివర్రు గ్రామాలలో గల ఎన్టీఆర్ విగ్రహాలకు మాజీమంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు, రేపల్లె మాజీ ఎంఎల్‌ఏ ముమ్మనేని వెంకటసుబ్బయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే భట్టిప్రోలు, పల్లెకోన, వెల్లటూరు, ఐలవరం గ్రామాలలో ఆయా గ్రామ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు జయసిలరావు, కె సుందరరావు, సిరాజుద్దీన్, సతీష్, రాయన ప్రసాద్, అనగాని ఏడుకొండలు, రావూరి వర ప్రసాద్, మాచర్ల నాగరాజు, దీపాల ప్రసాద్, వాకా శేషుబాబు ఉన్నారు.

వేగవంతంగా పిఎంజెఎవై కార్డుల వెరిఫికేషన్

ప్రజాశక్తి-బల్లికురవ

పిఎంజెఏవై కార్డుల వెరిఫికేషన్ మండలంలో వేగంగా జరుగుతోందని ఎంపీడీఓ సిహెచ్ కృష్ణ తెలిపారు. బుధవారం మండలంలోని సోమవరప్పాడు సచివాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కార్డుల వెరిఫికేషన్ కార్యక్రమాన్ని అడిగి తెలుసుకున్నారు. మొత్తం మండలంలో 19,566 కార్డులు ఉండగా ఇప్పటివరకు 15,056 కార్డుల వెరిఫికేషన్ పూర్తయినట్లు ఆయన చెప్పారు. మిగతా కార్డులను కూడా వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని, అందుకు సచివాలయ సిబ్బంది ప్రత్యేక డ్రైవ్‌తో పరిశీలిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఈఓఆర్‌డి సీతామాలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



స్పెషల్ డ్రైవ్‌లో పాల్గొన్న ఎంపిడిఓ కృష్ణ

పెన్షను రివిజన్ జరపాలి

- ఎన్ఎఫ్‌టిఇ రాష్ట్ర కార్యదర్శి కె.అంజయ్య డిమాండ్
- రెండో రోజుకు చేరిన ధర్నా



ధర్నా నిర్వహిస్తున్న బిఎస్ఎన్ఎల్ పెన్షనర్లు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

పెన్షను రివిజన్ 2017 జనవరి 1 నుంచి జరపాలని, పెండింగ్ మెడికల్ బిల్లులు చెల్లించాలని ఎన్ఎఫ్‌టిఇ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె.అంజయ్య డిమాండ్ చేశారు. పెండింగ్ మెడికల్ బిల్లులు చెల్లించాలని, పెన్షను రివిజన్ జరపాలని డిమాండ్ చేస్తూ ఆలిండియా యూనియన్ పిలుపు మేరకు ప్రకాశం బిఎస్ఎన్ఎల్ ఎదుట చేపట్టిన ధర్నా బుధవారం రెండో రోజుకు చేరింది. ఈ కార్యక్రమానికి ఎఐబిఎస్ఎన్ఎల్ పిడబ్ల్యుఎ జిల్లా కార్యదర్శి బి.బ్రహ్మానంద రెడ్డి అధ్యక్షత వహించారు. ధర్నాను ఉద్దేశించి అంజయ్య మాట్లాడుతూ పెన్షనర్లకు కేంద్ర ప్రభుత్వం పింఛను చెల్లిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లందరికీ పెన్షను రివిజన్ జరిపి కేవలం బిఎస్ఎన్ఎల్ పెన్షనర్లకు మాత్రం పెన్షన్ రివిజన్‌ను 2017 జనవరి 1 నుంచి పెండింగ్‌లో ఉంచటం అన్యాయమన్నారు. వెంటనే బిఎస్ఎన్ఎల్ పెన్షనర్లకు పెన్షను రివిజన్ జరపాలన్నారు. పెండింగ్ మెడికల్ బిల్లులు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐబిఎస్ఎన్ఎల్ పిడబ్ల్యుఎ సర్కిల్ సహాయ కార్యదర్శి ఆర్.నాగేశ్వరరావు, జిల్లా కోశాధికారి పి.తిరుపతి స్వామి, ఎన్.బాలసుబ్రహ్మణ్యం, పి.వెంకటయ్య, బివి.సురేష్, పి.నిరంజన్ కుమార్, పెండ్యాల ఆంజనేయులు, పి.ఆరోగ్యం, పెన్షనర్లు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి



జెండా ఆవిష్కరణలో సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-త్రిపురాంతకం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు తిప్పి కొట్టాలని సిఐటియు మండల కార్యదర్శి ఎనిబెర లాభాను తెలిపారు. ఈనెల 18 నుంచి కేరళలో సిఐటియు అఖిల భారత 17వ మహాసభలు నిర్వహిస్తున్న సందర్భంగా సీనియర్ నాయకులు వైటి ఆంజనేయులు బుధవారం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు నిరంతరం పోరాటాలు నిర్వ హిస్తు న్నట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారీ విధానాన్ని ప్రోత్సహిస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తూ ఈ తరుణంలో కార్మికులందరూ ఐక్యముగా ఉండి ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు గొట్టెముక్కల రాజ రామయ్యా, ఎనిబెర పిచ్చయ్య, ఆశా వర్కర్లు, మోటార్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు కాశిం సుబ్బారావు పాల్గొన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న డిఎల్‌పిఒ

నిధుల దుర్వినియోగంపై విచారణ

శింగరాయకొండ : మండల పరిధిలోని సోమరాజుపల్లి గ్రామ పంచాయతీలో ఒంగోలు డిఎల్‌పిఒ పద్మ ఆధ్వర్యంలో విచారణ జరిపారు. కరేడుకు చెందిన ఓ వ్యక్తి 2018, 2019 సంవత్సరాల్లో పంచాయతీ నిధులు దుర్వినియోగం అయినట్లు ఫిర్యాదు చేశాడు. అందులో భాగంగా అప్పటి పంచాయతీ కార్యదర్శి చక్రవర్తిని పిలిపించి రికార్డులను పరిశీలించారు. సోమరాజుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పకీరుపాలెంలో ఒకసారి రోడ్డు వేసి రెండుసార్లు రోడ్డు వేసినట్లుగా రూ. 84,512 రూపాయలు నగదు డ్రా చేసినట్లు గుర్తించారు. ఆ నిధులు కాంట్రాక్టర్‌కు చెల్లించారని అతని వద్ద నుంచి రికరీ చేయాలని డిఎల్‌పిఒ సూచించారు. అయితే రెండు రోజులు క్రితమే పంచాయతీ ఖాతాలో ఆ నిధులు జమ చేసినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి అంజలీదేవి, కార్యదర్శి సుధాకర్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి కృషి : బాలినేని

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నట్లు మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. 33వ డివిజన్ పరిధిలోని వడ్డెవానికుంటలో గడప గడపూ మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలినేని ఇంటింటికీ తిరిగి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నవరత్న పథకాల్లో భాగంగా అందుతున్న సంక్షేమ పథకాల గురించి లబ్ధిదారులతో మాట్లాడారు. అనంతరం బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి నవరత్న పథకాలు అందిస్తుందన్నారు. ఎలాంటి అవినీతికి, మధ్య వర్తులకు సంబంధం లేకుండా ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందిస్తున్నామని చెప్పారు. ప్రజలంతా మరోసారి జగన్ మోహన్‌రెడ్డి నాయకత్వాన్ని రాష్ట్రంలో కోరుకుంటున్నారని చెప్పారు. ప్రజల అండతో రానున్న ఎన్నికల్లో వైసిపి అధికారంలోకి రావడం ఖాయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, స్థానిక కార్పొరేటర్ పెద్దిరెడ్డి నియంతకుమారి, పెద్దిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కమిషనర్ వెంకటేశ్వరరావు, స్థానిక నాయకులు షేక్ నాగూర్, కో ఆప్షన్ సభ్యులు రషీదా, జేమ్స్ తదితరులు పాల్గొన్నారు. **చీమకుర్తి :** పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కృషి చేస్తున్నట్లు జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ తెలిపారు. చీమకుర్తిలోని గాంధీనగర్‌లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బూచేపల్లి వెంకాయమ్మ గడప గడపూ తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే టిజెఆర్. సుధాకర్‌బాబు, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లిశివప్రసాదరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, జడ్‌పిటిసి వేమాశ్రీనివాసరావు, వైసిపి పట్టణ అధ్యక్షుడు కె. శేఖరరెడ్డి, కౌన్సిలర్లు పత్తి కోటేశ్వరరావు, రాజ్యలక్ష్మి,సి హెచ్. మస్తాన్‌రెడ్డి,అయ్యపురెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. **కొండపి :** పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు తెలిపారు. కొండపి మండలం చిన్నకండ్లగుంట పంచాయతీ పరిధిలోని తాటాకులపాలెం గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు గడప గడపకూ తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి వన్నూరు సాహెబ్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



గడపగడపకూలో ఎమ్మెల్యే బాలినేని



గడపగడపకూలో బూచేపల్లి వెంకాయమ్మ



పోటీలో తలడిన ప్రకాశం, నెల్లూరు జిల్లాల మహిళలు

రసవత్తరంగా చెడుగుడు పోటీలు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

సంక్రాంతి పండుగ సందర్భంగా మండల పరిధిలోని అమ్మనబ్రోలు గ్రామంలో వైసిపి నాయకుడు కాట్రగడ్డ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి చెడుగుడు పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. మహిళా విభాగం ఫైనల్ పోటీల్లో ప్రకాశం, గుంటూరు జిల్లాల జట్లు తలపడగా ప్రకాశం జిల్లా జట్టు విజయం సాధించింది. గుంటూరు జిల్లా జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. మూడో స్థానాన్ని నెల్లూరు జిల్లా జట్టు కైవసం చేసుకుంది. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. తొలుత కబడ్డీ క్రీడాకారులను వైసిపి నాయకులు చుండూరు రవి, కె.త్రినాథ్ రెడ్డి పరిచయం చేసుకున్నారు. పురుషుల విభాగం పోటీలు జరుగుతున్నాయి.



క్రీడాకారులతో మస్తాన్

ముగిసిన క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి-పామూరు

క్రీడాకారులు ఆటల్లో నైపుణ్యం పెంచుకోవాలని సిఐటియు అధ్యక్షుడు కె. మస్తాన్ తెలిపారు. సంక్రాంతి సందర్భంగా మండల పరిధిలోని లక్ష్మినరసాపురం గ్రామంలో సిఐటియు ఆధ్వర్యంలో యూత్‌పోర్స్ షెటిల్ టోర్నమెంట్ నిర్వహించారు. విజేతలకు గ్రామానికి చెందిన కార్తీక్ కిషోర్, మాలకొండయ్య, ఖాజాహిమామ్ చేతుల మీదుగా బుధవారం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామిరెడ్డి, మాధవ రావు, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



బహుతులు అందజేస్తున్న నాయకులు

బహుమతులు అందజేత

ప్రజాశక్తి-పొన్నలూరు

సంక్రాంతి పండుగ సందర్భంగా మండల పరిధిలోని కె.అగ్రహారం గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. విజేతలకు మండల కోఆప్షన్ మెంబర్ ఎస్‌కె.రసూల్, వైసిపి గ్రామ న్వీనర్ వంగపాటి రామకృష్ణ, రేషన్ డీలరు ముత్తంగి మహేష్ చేతుల మీదుగా బుధవారం బహుమతలు ప్రదానం చేశారు. అగ్రహారం జట్టు మొదటి స్థానంలో నిలిచి రూ.15,116 నగదును అందుకుంది.

అంగన్‌వాడీ కేంద్రంలో పరిశీలన

ప్రజాశక్తి-తర్లుపాడు

మండల పరిధిలోని జగన్నాథపురం అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రత్యేక అధికారి కె.పరమేశ్వర రావు, ఎంపిడిఒఎస్.నరసింహులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం డంపింగ్ యార్డును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి సుభాకర్, హౌసింగ్ ఎఇ నిర్మల్‌బాబు, ఎపిఎం వెలుగు పిచ్చయ్య, అంగన్‌వాడీ కార్యకర్త లలిత తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతి గర్వించదగ్గ వ్యక్తి ఎన్‌టిఆర్



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే స్వామి

ప్రజాశక్తి-టంగుటూరు

తెలుగు జాతి గర్వించదగిన వ్యక్తి ఎన్‌టిఆర్ అని కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య తెలిపారు. ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా పంచాయతీ కార్యాలయం, బస్ స్టాప్ సెంటర్లలోని ఎన్‌టిఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించారు. తొలుత తూర్పునాయుడుపాలెంలో ఎన్‌టిఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు నివాళుర్పించారు. సూరారెడ్డిపాలెంలో సర్పంచి శైలుషా, ఉపసర్పంచి మొలకలపల్లి కోటేశ్వరరావు ఎన్‌టిఆర్‌కు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, టిడిపి మండల అధ్యక్షులు కామని విజయకుమార్, పట్టణ అధ్యక్షుడు కామని నాగశ్రీను, మండల తెలుగు యువత అధ్యక్షుడు అబ్బూరి అభిషేక్, ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యదర్శి ధర్నాసి బ్రహ్మానందం, ఉపసర్పంచి మక్కెన కోటేశ్వరరావు, వార్డు సభ్యులు కామని వెంకట్రావు, రాచపూడి మస్తానయ్య, కసుకుర్తి భాస్కర్, మాజీ ఎంపిపి చదలవాడ చంద్రశేఖర్, మల్లవరపు శ్రీదేవి పాల్గొన్నారు. **కొండపి :** సంక్షేమానికి ప్రతిరూపం దివంగత ముఖ్యమంత్రి ఎన్‌టి. రామారావు అని ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా ఎన్‌టిఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎన్‌టిఆర్ కూడలిలో ఏర్పాటు చేసిన అన్న దానాన్ని ఎమ్మెల్యే స్వామి, దామచర్ల సత్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు జి.రామయ్యచౌదరి, రాష్ట్ర మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరీ రాయపాటి సీతమ్మ, టిడిపి మండల అధ్యక్షుడు బొడ్డపాటి యలమంద నాయుడు, నరసారెడ్డి, ఎఎంసి మాజీ డైరెక్టర్ తిప్పారెడ్డి కృష్ణారెడ్డి, బిసి సెల్ నాయకుడు బత్తుల నారాయణస్వామి,తెలుగు యువత అధ్యక్షుడు షేక్ ఖాలేషా, మండల కార్యనిర్వాహఖ కార్యదర్శి మారెడ్డి అబ్బిరెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

పెట్లూరులో అన్నదానం

ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని పెట్లూరు గ్రామంలో స్వీట్లు, పండ్లు చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసుర్నతం ఫౌండేషన్ అధ్యక్షుడు ఆరితోటి బాబూరావు, ఎఎంసి మాజీ డైరెక్టర్ కందిమళ్ల లక్ష్మీనారాయణ, నరసింహం, మూలె రామారావు, తానికొండ ఆంజనేయులు, వేముల శ్రీనివాసరావు, వేముల మల్లికార్జునరావు పాల్గొన్నారు. **సిఎస్‌పురం :** టిడిపి నాయకులు ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎన్‌సి. మాలకొండయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, షేక్ అబ్దుల్లా, బి.రమేష్, షేక్. రజాక్‌బాష, జగన్నాధం, లక్ష్మీదేవి, దేవేండ్ల తిరుపతయ్య, వెంకటాద్రి, తోట చిన్నవెంకట కొండయ్య పాల్గొన్నారు. **పెద్దారవీడు :** మండల పరిధిలోని దేవరాజుగట్టులో టిడిపి మండల అధ్యక్షులు మెట్టు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి యర్రగొండపాలెం నియోజక వర్గ ఇన్‌ఛార్జి గూడూరీ ఎరిక్షన్‌బాబు ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గొట్టం శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, గుమ్మా గంగరాజు పాల్గొన్నారు. **వెలిగండ్ల :** ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా

ఎన్టీఆర్‌కు ఘన నివాళి

ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైద్యశాలలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, తెలుగు యువత కర్నాటి భాస్కర్‌రెడ్డి, మండల తెలుగు రైతు మీనిగ కాశయ్య, కేసరి రమణారెడ్డి, మోటాటి సుబ్బారెడ్డి, మండల కార్యదర్శి కారంపూడి వెంకటేశ్వర్లు, బొప్పరాజు లక్ష్మీనారాయణ, పోకల పుల్లారెడ్డి, ఎస్‌సి సెల్ అధ్యక్షులు గోనా వెంకటయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహార్, బైసాని సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. **పొన్నలూరు :** ఎన్‌టిఆర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ విగ్రహానికి టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి దామచర్ల సత్య, టిడిపి మండల అధ్యక్షుడు అనుమల సాంబశివరావు, ఉపాధ్యక్షుడు తానికొండ మహేంద్ర పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **యర్రగొండపాలెం :** టిడిపి యర్రగొండపాలెం నియోజక వర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ వర్ధంతి నిర్వహించారు. తొలుత పార్టీ కార్యాలయం నుంచి ఎన్‌టిఆర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ మాబు, షేక్ ఇస్మాయిల్, షషేక్ మస్తాన్‌వలి, షేక్ వలి, శనగా నారాయణరెడ్డి, తోటా మహేష్ నాయుడు, వెంకట్రావు, జడ్డా రవి, కోట్ల గోవిందు, కామేపల్లి వెంకటేశ్వర్లు, యూసూఫ్, మంత్రూ నాయక్, రఫి, లక్ష్మయ్య పాల్గొన్నారు. మన్నె రవీంద్ర ఆధ్వర్యంలో కూడా వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఊట సీతారామయ్య, పెద్దన్న, రావూరి సుబ్బారావు, వెంకటరెడ్డి, సుందర్ పాల్గొన్నారు.



మార్కాపురంలో రక్తదానం చేస్తున్న దృశ్యం

మార్కాపురం : మార్కాపురంలో ఎన్‌టిఆర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక జవహార్ నగర్ కాలనీలో కందుల నారాయణరెడ్డి ఇంటివద్ద రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి కందుల రామిరెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలి, పట్టణ ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీనివాసులు, ఒంగోలు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి వెంకట సత్యనారాయణ, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.మస్తానయ్య, టిడిపి పట్టణ బిసిసెల్ అధ్యక్షుడు పిన్నిక శివ, టిడిపి మున్సిపల్ కౌన్సిలర్ యేర్వ వెంకటనారాయణరెడ్డి, టిడిపి నాయకులు మాలపాటి వెంకటరెడ్డి, ఖాన్, సయ్యద్ గఫార్, దూదేకుల నాసరయ్య, పిన్నిక మల్లికార్జున పాల్గొన్నారు. **కొమరోలు :** దివంగత ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి గిద్దలూరు నియోజక వర్గఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక విట్టా సుబ్బరత్నం కల్యాణ మండపంలో రక్తదానం శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు బోనేని వెంకటేశ్వర్లు, శేఖర్, బత్తుల పాండు, ఎన్‌టిఆర్ అభిమానులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **దొనకొండ :** టిడిపి మండల అధ్యక్షుడు నాగులపాటి శివకోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మోడీ వెంకటేశ్వర్లు, కొమ్మతోటి సుబ్బారావు, కామేపల్లి చెంచయ్య, ఎగ్గోని యల్లారెడ్డి, నిమ్మకాయల సుబ్బారెడ్డి, పత్తి వెంకటేశ్వర్లు, తోహిద్, ఎస్.నాగసుబ్బారెడ్డి,



పామూరులో నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఉగ్ర

పి.సత్యానందం, తోట కోటేశ్వరరావు, బొందల చిన్నమరియదాసు, సైరస్ పాల్గొన్నారు. **గిద్దలూరు :** మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు. **దర్శి :** ఎన్‌టిఆర్ వర్ధంతిని టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గడియార స్తంభం సెంటర్‌లోని ఎన్‌టిఆర్, నారపశెట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శి మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నారపశెట్టి పాపారావు, నగర పంచాయతీ చైర్మన్ నారపశెట్టి పిచ్చయ్య, టిడిపి మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు యాదగిరి వాసు, నగర పంచాయతీ వైస్ చైర్మన్ స్టీవెన్, అధికార మహిళా ప్రతినిధి శోభారాణి, నాయకులు వెంకటేశ్వర్లు, సంగా తిరుపతిరావు, వలిబాబు, రఘురామయ్య, నల్లూరి సుబ్బారావు, గొర్రె సుబ్బారెడ్డి, కలవకొలను శేఖర్‌బాబు, శ్రీనివాస రావు, నారపశెట్టి మధు, పవన్, మునగా వెంకన్న, నాగేశ్వరరావు, బాలకృష్ణ, గోవిందరెడ్డి, సుభాని, శ్రీను, అంజి, అంజిరెడ్డి, సుబ్బారావు పాల్గొన్నారు. **చీమకుర్తి :** దివంగత ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టిడిపి కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 30 మంది రక్తదానం చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్, ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల కరస్పాండెంట్ కంచర్ల శ్రీకాంత్, టిడిపి జిల్లా నాయకులు మన్నం ప్రసాదు, కాట్రగడ్డ రమణయ్య, గొల్లపూడి సుబ్బారావు,సూరంపల్లి హనుమంతరావు, పుట్టా బ్రహ్మయ్య,కె.రాఘవరావు,కె. గంగాధరరావు, కౌన్సిలర్లు గొల్లపూడి రమాదేవి,గోరంట్ల అంజలి,శిద్దా సుధాకర్ పాల్గొన్నారు.**శింగరాయకొండ :** టిడిపి ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా కందుకూరు రోడ్డు వద్ద ఉన్న ఎన్‌టిఆర్, దామచర్ల విగ్రహాలకు ఎమ్మెల్యే డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దామచర్ల సత్యనారాయణ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేల్పుల సింగయ్య, చీమకుర్తి కష్ణ ,సన్నెబోయిన శ్రీనివాసులు నాయుడు, కూనపు రెడ్డి వెంకటసుబ్బారావు ,మించల బ్రహ్మయ్య , ఇమ్మడిశెట్టి రామారావు, కనిగిరి వెంకటేశ్వర్లు ,చిగురుపాటి శేషగిరి, షేక్ యస్ధాని, సుదర్శి ప్రసాద్‌రావు హరిబాబు పాల్గొన్నారు. **నాగులుప్పలపాడు :** మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఎన్‌టిఆర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. మద్దిరాలపాడులో సర్పంచి స్వర్ణ అనూరాధ ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ విగ్రహానికి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఖాజావలి, గుమ్మడి



దర్శిలో నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే పాపారావు

సాయిబాబు, సునీల్ పాల్గొన్నారు. పోతవరం, నాగులుప్పలపాడు గ్రామాల్లో టిడిపి సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి విజయకుమార్ ఎన్‌టిఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఉప్పుగుండూరులో కనగాల శ్రీను, సెల్వం ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎంపిపి ఎం. వీరయ్య చౌదరి, టిడిపి మండల అధ్యక్షుడుతేళ్ళ మనోజ్, ఉపాధ్యక్షుడు పీకా బైరేగి తదితరులు పాల్గొన్నారు. **మద్దిపాడు :** మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఎన్‌టిఆర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దిపాడు, నందిపాడు , దొడ్డవరం, సీతారాంపురం, గుళ్లాపల్లి, మల్లవరం, వెల్లంపల్లి, కొలచనకోట, బసవన్నపాలెం, ఇనమనమెళ్ళూరు, పెదకొత్తపల్లి, లింగంగుంట గ్రామాల్లో ఎన్‌టిఆర్ విగ్రహాలకు నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో టిడిపి సంతనూతలపాడు నియోజక వర్గ ఇన్‌ఛార్జి బిఎన్. విజయ్‌కుమార్ , టిడిపి మండల అధ్యక్షుడు మండవ జయంతిబాబు, ఎఎంసి బాజీ చైర్మన్ మండవ రంగారావు, మండల టిడిపి కార్యదర్శి ముత్తనపల్లి రామలింగం, ఎస్‌సి సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు ప్రభాకర్, మాజీ సర్పంచి ఉప్పుగుండూరు నాగేశ్వర్రావు బీసీ సెల్ అధ్యక్షుడు సుద్దపల్లి అనిల్ తదితరులు పాల్గొన్నారు. **సంతనూతలపాడు రూరల్ :** మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఎన్‌టిఆర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సంతనూతలపాడు బస్టాండ్ సెంటర్‌లోని ఎన్‌టిఆర్, మన్నం వింగయ్య విగ్రహాలకు టిడిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే బిఎన్. విజయకుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రక్తదాన శిబిరం, అన్నదాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు అధ్యక్షుడు మద్దినేని హరిబాబు, బొమ్మినేని రామాంజనేయులు సిరిపురపు రుద్రయ్య, వివరం గోవిందయ్య, తన్నీరు శ్రీనివాసరావు, రంపతోటి అంకారావు, చెరుకూరి శ్రీనివాసరావు , టిడిపి అధ్యక్షుడు శ్రీనివాసరావు, మండల తెలుగు యువత అధ్యక్షుడు ముప్పరాజు శ్రీనివాసరావు, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు నార్నే మాధవీలత తదితరులు పాల్గొన్నారు. **జరుగుమల్లి :** మండల పరిధిలోని కామేపల్లి గ్రామంలో ఎన్‌టిఆర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్యా, కొండపి ఎమ్మెల్యే డాలా బాల శ్రీ వీరాంజనేయ స్వామి ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి షేక్ మనీషా అమీర్‌బాషా, మాజీ సర్పంచి ఏలూరి రాంబాబు, పెదబాబు, టిడిపి నాయకులు కొమ్మాలపాటి కష్ణ, రావి నాగేశ్వరరావు, బత్తిన పూర్ణ చంద్రరావు, దగ్గుమాటి సుబ్బారెడ్డి పాల్గొన్నారు. **పామూరు :** ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని కంభాలదిన్నె, బొట్లగూడూరు, పామూరు టిడిపి కార్యాలయాలలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి టిడిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా టిడిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ఎన్‌టిఆర్ ఆశయాలు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడ్లు పువ్వాడి వెంకటేశ్వర్లు, మాజీ జడ్‌పిటిసి బొల్లా మాల్యాద్రిచౌదరి, నాయకులు అడుసుమల్లి ప్రభాకర్, రమణయ్య, కాజారహంతుల్లా, మాలకొండరాయుడు, పాలపర్తి వెంకటేశ్వర్లు, సత్యం, రామారావు పాల్గొన్నారు.



శింగరాయకొండలో అన్నదానం చేస్తున్న నాయకులు



కామేపల్లిలో మాట్లాడుతున్న దామచర్ల సత్య



చీమకుర్తిలో నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే విజయ్‌కుమార్



గిద్దలూరులో రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న అశోక్‌రెడ్డి

'కానిస్టేబుల్' మోడల్ పరీక్ష

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహణ

ప్రజాశక్తి-రేపల్లె

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పోలీసు కానిస్టేబుల్ మోడల్ పరీక్ష స్థానిక ఆదర్శ డిగ్రీ కాలేజీలో నిర్వహించారు. ముందుగా కానిస్టేబుల్ మోడల్ పేపర్ని ఆదర్శ కాలేజీ ప్రిన్సిపాల్ ఏసుబాబు, డివైఎఫ్ఐ రేపల్లె గౌరవ అధ్యక్షుడు సీహెచ్ మణిలాల్ డివైఎఫ్ఐ నాయకులు వై నవీన్, వికీ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ వికీ ఆవిష్కరించారు. మొత్తం 70 మంది అభ్యర్థులు పరీక్ష రాశారు. 200 మార్కులకు 3 గంటల సమయం ఉండేలా పరీక్ష మధ్యాహ్నం 2.00 గంల నుంచి 5.00 గంటల వరకు జరిగింది. రేపల్లెలో అత్యధిక మార్కులు మొదటి బహుమతి కె వంశీకృష్ణ 110మార్కులు, మూరతోట, రెండో బహుమతి జయప్రకాష్ 101 మార్కులు వికీ కోచింగ్ సెంటర్ అభ్యర్థి సాధించారు. డివైఎఫ్ఐ రేపల్లె డివిజన్ గౌరవ అధ్యక్షుడు సీహెచ్ మణిలాల్ మరియు రేపల్లె పట్టణ నాయకులు వైనవీన్ లు మాట్లాడుతూ డివైఎఫ్ఐ యువజన సంఘంగా నిరుద్యోగుల సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. జాబ్ కేలండర్ విడుదల చేయాలని ఆందోళనలు, కానిస్టేబుల్ అభ్యర్థుల వయోపరిమితిని రెండు సంవత్సరాలు పెంచడంలో విద్యార్థి, యువజన సంఘాలు కలిసి పోరాటాలు చేశాయని అన్నారు. కానిస్టేబుల్ పరీక్షలుకి సిద్ధం అవుతున్న అభ్యర్థుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రముఖ విద్యావేత్త కేఎస్ లక్ష్మణరావు పర్యవేక్షణలో డివైఎఫ్ఐ మోడల్ కానిస్టేబుల్ పరీక్ష చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. భవిష్యత్తులో నిరుద్యోగుల సమస్యలపై డివైఎఫ్ఐ నిర్వహించే పోరాటాల్లో యువత పాల్గొనాలని పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ నాయకులు ఐ లీలకోటేశ్వరరావు, బి నాగేశ్వరరావు, వాసు పాల్గొన్నారు.




రేపల్లెలో పోలీస్ కానిస్టేబుల్ మోడల్ పేపర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్, డివైఎఫ్ఐ నాయకులు.. చెరుకుపల్లిలో ఎస్ఐ డి వెంకట కొండారెడ్డి..

చెరుకుపల్లి: లక్ష్యాలను సాధించాలంటే ఏకాగ్రతతో పాటు, అంకుంఠిత దీక్షతో కృషి చేయాలని చెరుకుపల్లి ఎస్ఐ డి వెంకట కొండారెడ్డి అన్నారు. ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పోలీస్ కానిస్టేబుల్ మోడల్ పరీక్షను బుధవారం నిర్వహించారు. స్థానిక ఎమ్మెస్సార్ స్టడీ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో చెరుకుపల్లి ఎస్ఐ డి వెంకట కొండారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని పరీక్ష పత్రాన్ని విడుదల చేశారు. ఈ నెల 22వ తేదీన జరిగే ప్రిలిమ్స్ పరీక్షలో అభ్యర్థులు విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ ప్రతి ఒక్క అభ్యర్థి సెల్ ఫోన్లు దూరంగా ఉంచి ఏకాగ్రతతో లక్ష్యాలను సాధించాలని పేర్కొన్నారు. పరీక్షకు వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో అభ్యర్థులు హాజరయ్యారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మనోజ్ కుమార్ మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడిన 2019 సంవత్సరం నుంచి జరుగుతున్న మొట్టమొదటి పోలీస్ కానిస్టేబుల్ పరీక్ష ఇదే అన్నారు. మొత్తం 6,511 పోస్టులకు పరీక్ష జరుగుతోందన్నారు. ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ చేసిన పోరాటాల ఫలితంగానే విడుదల చేసిన పోస్టుల ప్రక్రియను అభ్యర్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కే శరత్, స్టడీ సర్కిల్ నిర్వాహకులు చెన్నుపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మనువాద శక్తులకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

ఇంకొల్లులోని కామ్రేడ్ మాదాల హనుమంతరావు నివాసంలో బాపట్ల జిల్లా సిపిఐ (ఎంఎల్) రెడ్ స్టార్ కమిటీ సమావేశం జరిగింది. సమావేశానికి జిల్లా కమిటీ సభ్యులు షేక్ బాబు అధ్యక్షత వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి సిపిఐ (ఎంఎల్) రెడ్‌స్టార్ కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ మహ్మద్ బాషా మాట్లాడుతూ 67 ఏళ్ళలో పాలకులు చేసిన అప్పులు రూ.55 లక్షల కోట్లు కాగా నరేంద్ర మోడీ (బిజెపి) కేవలం 8ఏళ్ళ పాలనలో చేసిన అప్పులు రూ.80 లక్షల కోట్లకు చేరాయన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్‌పరం చేయడం గురించి, వ్యాపారస్తులు, కార్పొరేట్లు ఎగవేస్తున్న ఆదా యపు పన్ను గురించి, కార్పొరేట్లకు ఇస్తున్న లక్షల కోట్ల రుణమాఫీ గురించి, గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ఎటువంటి చర్యలు తీసుకోకుండా గత ప్రభుత్వాల మీద నిందలు వేస్తూ కాలయాపన చేస్తోందని విమర్శించారు. దేవుడు, మతం, కులం, హలాల్, హిజాబ్, మసీదు, ఆవు అంటూ మనువాద హిందుత్వ సైద్ధాంతిక ప్రాతిపదికతో ప్రజల మధ్య వైషమ్యాలు పెంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరి సైద్ధాంతిక ప్రాతిపదికను బట్టబయలు చేసి ఓడించాలని పిలుపునిచ్చారు. 1927 డిసెంబర్ 25వ తేదీన డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ మనుస్మృతిని తగులబెట్టి సంఘపరివార్ శక్తులకు సవాల్ విసిరారన్నారు. దళితులు మైనార్టీలు ఆదివాసులు పేదలపై బ్రాహ్మణీయ ఆర్ఎస్ఎస్, బిజెపి శక్తుల దాడిని ప్రతిఘటించి ఓడించాలని సమావేశంలో తీర్మానించారు. కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి మేకా ఇర్మియా, సుజాత, డి పౌలు, కె మధు, అడే నీలాంబరం, పల్లెపోగు ఇశ్రాయేలు, వి చలపతి, డి సుబ్బారావు, వీరాస్వామి పాల్గొన్నారు.

దక్షిణ భారత ఉత్తమ ఖోఖో ఆటగాడిగా సిఈసి విద్యార్థి

ప్రజాశక్తి-చీరాల

దక్షిణ భారత సాంకేతిక విశ్వవిద్యాలయాల ఖోఖో టోర్నీలో ఉత్తమ ఆటగాడిగా చీరాల ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థి ఎంపికయ్యారు. ఈనెల 9 నుంచి 12 వరకు జేఎన్టీయూ కే ఆధ్వర్యంలో కాకినాడలో దక్షిణ భారత సాంకేతిక విశ్వవిద్యాలయాల ఖో ఖో పోటీలు జరిగాయి. ఈ పోటీలలో ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడు, పాండిచ్చేరిల నుంచి 78 జట్లు పాల్గొన్నాయి. జేఎన్టీయూకే తరఫున చీరాల ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఏ శివారెడ్డి, వి ఏడుకొండలరెడ్డి ప్రాతినిధ్య వహించారు. తుది పోరులో జేఎన్టీయూకే జట్టు ఎఎన్ జట్లు తలపడ్డాయి. ఈ పోరులో చీరాల ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన శివారెడ్డి, ఏడుకొండలురెడ్డి అద్భుత ప్రతిభ కనబరిచి జట్టును విజేతగా నిలపడంలో కీలక పాత్ర పోషించారు. ఈ టోర్నీ మొత్తానికి ఉత్తమ ఆటగాడిగా శివారెడ్డి ఎంపికయ్యారు. దక్షిణ భారతదేశ స్థాయిలో మొదటి స్థానం జేఎన్టీయూకే జట్టుకు రాగా ద్వితీయ స్థానం ఏఎన్యూ జట్టు, తృతీయ స్థానం మంగళూరు జట్టు, నాలుగో స్థానం దావణగెరి యూనివర్సిటీ జట్లు కైవసం చేసుకున్నాయి. ఫిబ్రవరిలో మీరట్‌లో జరిగే అఖిల భారత స్థాయి సాంకేతిక విశ్వవిద్యాలయాల ఖోఖో పోటీల్లో దక్షిణ భారతదేశ నుంచి జెఎన్‌టియూ జట్టు పాల్గొంటుంది. ఈ సందర్భంగా కళాశాలలో బుధవారం క్రీడాకారులు ఏ శివారెడ్డి, వి ఏడుకొండలరెడ్డిని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రవికుమార్, పిడి కే శ్రీనివాసరావు, ఎంబీఏ హెచ్ఓడి ప్రకాష్‌రాజు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, యాజమాన్యం అభినందించారు. ప్రిన్సిపల్ రవికుమార్ మాట్లాడుతూ తమ కళాశాల నుంచి ఇద్దరు ఆటగాళ్లు జేఎన్టీయూకే జట్టుకు ప్రాతినిధ్యం వహించటం వీరిలో శివారెడ్డి దక్షిణ భారత దేశ స్థాయిలో ఉత్తమ ఆటగాడిగా నిలవడం గర్వకారణమని అన్నారు. క్రీడాకారులు మాట్లాడుతూ కళాశాల అందించిన తోడ్పటుతోనే తాము ఈ స్థాయికి వచ్చామని తెలిపారు.



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపల్ రవికుమార్

సేంద్రీయ ఎరువులతో మంచి దిగుబడి

ప్రజాశక్తి-చీరాల: రైతులు సేంద్రియ జీవన ఎరువుల వాడకాన్ని, పచ్చిరొట్ట పైరుల పెంపకాన్ని అలవాటు చేసుకోవాలని, తద్వారా నాణ్యమైన పంట దిగుబడి జరుగుతుందని ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె అన్నపూర్ణ అన్నారు. బుధవారం స్థానిక షాదీఖాన ఆవరణలో ఆత్మ ప్రకాశం జిల్లా ఆధ్వర్యంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని చీరాల సబ్ డివిజన్ పరిధిలోని చీరాల, వేటపాలెం, చినగంజాం మండలాల్లోని రైతులకు సమగ్ర యాజమాన్య పద్ధతులపై ఒక్కరోజు శిక్షణ, అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ వివిధ పంటలైన వరి, మొక్కజొన్న, వేరుశనగ పంటలపై సమగ్ర పురుగులు, తెగుళ్ల యాజమాన్యం గురించి ప్రొజెక్టరు ద్వారా రైతులకు వివరించారు. వ్యవసాయ పరిశోధనా స్థానం దర్శి ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ ప్రమీలరాణి వివిధ పంటలలో కలుపు నివారణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో చీరాల సబ్ డివిజన్ ఏడిఏ ఎన్ రాణి, ఎఫ్‌టీసీ, ఏడిఏ ప్రభాకరరావు, ఎఓ శేషమ్మ, బాపట్ల ఏవో ఉమామహేశ్వరరావు, చీరాల, వేటపాలెం, చినగంజాం మండలాల వ్యవసాయ అధికారులు, మాబ్ చైర్‌పర్సన్ రమణారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

మోటారు మెకానిక్ నిజాయితీ

ప్రజాశక్తి-చీరాల: గత కొన్నిరోజులుగా దుకాణాల మధ్య ఉన్న టీవీఎస్ ద్విచక్ర వాహనాన్ని పోలీసులకు అప్పగించి తన నిజాయితీని చాటుకున్నాడు ఓ మెకానిక్. వివరాల్లోకెళితే.. పట్టణంలోని శాంతి థియేటర్ పక్క రోడ్డులో గత ఐదురోజులుగా అనుమానంగా ఓ టీవీఎస్ ఎక్సెల్ వాహనాన్ని గుర్తుతెలియని వ్యక్తులు నిలిపివేసి వెళ్లిపోయారు. దీనిని గమనించిన సమీప మెకానిక్ షేక్ జిలానీ పోలీసులకు విషయాన్ని చేరవేశారు. దీంతో జిలానీతోపాటు మెకానిక్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మీరా ఆధ్వర్యంలో టీవీఎస్ ఎక్సెల్ వాహనాన్ని పోలీసులకు అప్పగించారు. వాహనాన్ని అప్పగించటంపై ఒకటో పట్టణ సీఐ మల్లిఖార్జునరావుతోపాటు పోలీసులు జిలానీని అభినందించారు.

అంతర్జాతీయ శిక్షణకు బాపట్ల వ్యవసాయ విద్యార్థులు

ప్రజాశక్తి-బాపట్ల రూరల్: బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు అంతర్జాతీయ శిక్షణకు ఎంపికైనట్లు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి శ్రీనివాసరావు తెలిపారు. ఎంపికైన విద్యార్థుల అభినందన కార్యక్రమం బుధవారం కళాశాలలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జాతీయ ఉన్నత విద్యా పథకం–ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్, సంస్థాగత అభివృద్ధి ప్రణాళిక సహకారంతో విద్యార్థులు 60 రోజులపాటు ఈ శిక్షణ పొందనున్నట్లు ఆయన తెలిపారు. వ్యవసాయ ఆహార వ్యవస్థలు, అనుబంధ వ్యవస్థాపకత, నాయకత్వం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు అనే అంశంపై అమెరికాలోని కాన్సాస్, స్టేట్ యూనివర్సిటీలో శిక్షణ నిమిత్తం జి వైదేహి, ఏటిఆర్ శ్రీహరి, పల్లవి బిస్, వి కిరణ్మయి ఎంపిక కాగా, మొక్కల జీవశాస్త్రంపై జ్ఞానాన్ని పెంపొందించటం అనే అంశంపై అమెరికాలోని మసాచుసెట్స్ ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీలో శిక్షణ నిమిత్తం ఇఎన్ మోహన్ కుమార్ ఎంపికయ్యారని తెలిపారు. "ఫ్యాకల్టీ సాధికారత మరియు ఎంటర్ప్రెన్యూర్షిప్‌ను ప్రోత్సహించడం, స్టార్టప్ పర్యావరణ వ్యవస్థకు మద్దతు ఇవ్వడం ద్వారా విద్యా వాతావరణాన్ని మెరుగుపరచడం అనే అంశంపై ఫిన్లాండ్‌లోని టాంపీర్ యూనివర్సిటీలో శిక్షణ నిమిత్తం షేక్ ముజాహిద్ మరియు గడ్డం రాకేష్ ఎంపికైనట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సేద్య విభాగాధిపతి డాక్టర్ కె చంద్రశేఖర్. ఆర్థిక శాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వి సీతారాంబాబు మరియు కీటక శాస్త్ర విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

మార్చి 4,5 తేదీల్లో టైప్ రైటింగ్ పరీక్షలు

ప్రజాశక్తి-రేపల్లె

స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ వారు, రాష్ట్ర వ్యాప్తంగా టైప్ రైటింగ్ పరీక్షలు ఇంగ్లీష్, తెలుగు, హిందీ భాషలలో లోయర్ గ్రేడ్, హయ్యర్ గ్రేడ్, అదనంగా ఇంగ్లీష్ జూనియర్ గ్రేడ్ పరీక్షలను, నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ టైప్ రైటింగ్ అండ్ షార్ట్ హ్యాండ్ ఇన్స్టిట్యూట్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సివి మోహన్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 4,5 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా 38 కేంద్రాల్లోనూ, షార్ట్ హ్యాండ్ తెలుగు పరీక్షలు ఫిబ్రవరి 25వ తేదీన, షార్ట్ హాండ్ ఇంగ్లీష్ పరీక్షలు ఫిబ్రవరి 26వ తేదీన, అన్ని గ్రేడ్‌లలోను, 6 కేంద్రాలలో నిర్వహిస్తున్నామని తెలిపారు. వీటికి జనవరి 11న పరీక్షల నోటిఫికేషన్ ఇచ్చారని తెలిపారు. సదరు పరీక్షలకు హాజరు కాదలచినవారు, పూర్తి వివరాలకు వెంటనే స్థానికంగా ఉన్న ప్రభుత్వ గుర్తింపు కలిగిన టైప్ ఇనిస్టిట్యూట్స్‌ను సంప్రదించాలని, సకాలంలో పరీక్ష ఫీజులు చెల్లించాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వానరానికి అంతిమయాత్ర

ప్రజాశక్తి-సంతమాగులూరు: మండలంలోని పుట్టావారిపాలెం, అడ్డ రోడ్డు జంక్షన్‌లో బుధవారం ఒక కోతి అటు ఇటు తిరుగుతున్న సమయంలో విద్యుత్ షాక్ గురై మృతి చెందింది. ఈ సంఘటన చూసిన స్థానికులు, జంతు ప్రేమికులు కొందరు కోతి మృతదేహాన్ని రిక్షాపై కుర్చీలో ఉంచి పసుపు కుంకుమ చల్లి గ్రామం మొత్తం ఊరేగించారు. వానరానికి అంత్యక్రియలు నిర్వహించినవారికి గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.

నక్కలపాలెంలో నేత్రదానం

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్: ఇంకొల్లు మండలంలోని నక్కలపాలెంలో నేత్రదానం జరిగింది. గ్రామానికి చెందిన బాచిన నాగేంద్రమ్మ(90) మృతి చెందగా నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. గుంటూరు శంకర కంటి వైద్యులు నక్కలపాలెం వచ్చి నాగేంద్రమ్మ కార్నియాలను సేకరించారు. నేత్రదానం చేసినందుకు రోటరీ అవయవదాన కమిటీ సభ్యులు జెట్టి వెంకటేశ్వర్లు, సోమేపల్లి రామ్మోహన్‌రావు, క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు భవనం అంజిరెడ్డి, కరి కమలేశ్వరరావు, వంకాయలపాటి శ్రీమన్నారాయణలు కుటుంబ సభ్యులను అభినందించారు.

సచివాలయంలో అగ్ని ప్రమాదం

ప్రజాశక్తి-బాపట్ల రూరల్: బాపట్ల మండలం బేతపూడి గ్రామ సచివాలయంలో బుధవారం అగ్నిప్రమాదం సంభవించింది. షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ ప్రమాదంలో సచివాలయంలోని ఇన్వర్టర్, కంప్యూటర్‌లు, రికార్డులు, వన్ బి అడంగల్ రికార్డులు, ప్రభుత్వ పథకాల కోసం ప్రజలు చేసుకున్న దరఖాస్తులు కాలిపోయినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.5 లక్షల మేర ఆస్తి కాలిపోయింది. రూ.3 లక్షల ఆస్తిని కాపాడినట్లు అధికారులు తెలిపారు. సంఘటనా స్థలానికి ఈఓపిఆర్‌డి శరత్ బాబు వెళ్లి పరిశీలించారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

అసైన్డ్ భూముల లబ్ధిదారుల విచారణ

ప్రజాశక్తి-బల్లికురవ: కూకట్లపల్లి అసైన్డ్ భూములకు సంబంధించి తహశీల్దారు సీతారత్నం బుధవారం విచారణ ప్రారంభించారు. గత కొంతకాలంగా బల్లికురవ మండలం కూకట్లపల్లి గొర్రెపాడు గ్రామాల దళితులకు చెందిన అన్యాక్రాంతమైన అసైన్డ్ డీకే భూముల గురించి స్థానికులు ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గత వారంలో బల్లికురవ తహశీల్దారు ఆఫీస్ వద్ద నాలుగు రోజులు పాటు రిలే నిరాహార దీక్షలు చేశారు. తహశీల్దారు ఇచ్చిన హామీ మేరకు బుధవారం ఆమె ప్రత్యక్షంగా కూకట్లపల్లి ఎస్సీ కాలనీకి చెందిన దళితులను విచారించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ అర్హులైన వారందరికీ న్యాయం జరిగే విధంగా ప్రయత్నం చేస్తామని, దళితుల భూములకు సంబంధించిన వివరాలు తెలియచేయాలని కోరారు. భూములు ఆక్రమించుకున్న ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సర్వేయర్ ఎస్కే బాషా, కూకట్లపల్లి గ్రామ భూ పోరాట కమిటీ సభ్యులు ముట్లూరి లాబాను, వేల్పుల యోబు, తంగిరాల రాజెమ్మ, గొల్లపూడి అంజయ్య పాల్గొన్నారు.

సంక్షోభ పాలనతో ప్రజల అవస్థలు

టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

ప్రజాశక్తి-కనిగిరి


ఇదేం ఖర్మ కార్యక్రమంలో ఉగ్ర నరసింహారెడ్డి

రాష్ట్రంలో సాగుతున్న సంక్షోభ పాలనను పారద్రోలేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, సంక్షేమం పేరుతో సంక్షోభ పాలన సాగిస్తుండటంతో వైసీపీ ప్రభుత్వ విధానాల వల్ల ప్రజలు అవస్థలు పడుతున్నారని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని బొమ్మిరెడ్డిపల్లిలో రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమాన్ని పార్టీ మండలపార్టీ అధ్యక్షుడు నంబుల వెంకేటేశ్వర్లు ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బేరి పుల్లారెడ్డి, ముచ్చుమారి చెంచిరెడ్డి, ఎం ఓబుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కార్యాలయం ప్రారంభం

పిసిపల్లి: మండల కేంద్రమైన పిసిపల్లిలో టిడిపి కార్యాలయాన్ని బుధవారం కనిగిరి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి, మాజీ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రారంభించారు. టిడిపి మండల అధ్యక్షులు వేమూరి రామయ్య అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగనంపేందుకు టిడిపి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గ యువత ప్రధాన కార్యదర్శి మూలే మహేంద్రరెడ్డి, ఐటిడిపి నాయకులు మూలే సత్యంరెడ్డి, కరణం గంగయ్య, కడప ఓబుల్‌రెడ్డి, మరియు ఆరు మండలాల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

యుగ పురుషుడు ఎన్టీఆర్

- టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల
- రక్తదాన శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సినీ, రాజకీయ రంగంలో ఎన్నో సంస్కరణలకు ఆద్యుడైన ఎన్టీఆర్ యుగ పురుషుడని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధనరావు కొనియాడారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి సందర్భంగా గురువారం టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు అధ్యక్షతన గుంటూరు రోడ్డులోని పార్టీ కార్యాలయంలో వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు. తొలుత ఒంగోలు నగరంలోని అద్దంకి బస్టాండ్, కర్నూలు రోడ్డు పై ఓవర్, కమ్మపాలెం, ఆర్టీసి బస్టాండ్ రోడ్డు, అంజయ్య రోడ్డు నిర్మలనగర్ పార్క్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి, పొనుగుపాటి కోటేశ్వరరావు విగ్రహాలకు నగరంలోని పలు ప్రాంతాలలోని ఎన్టీఆర్ చిత్రపటాలకు దామచర్ల జనార్ధన రావు, టిడిపి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎన్టీఆర్ భవన్‌లో జరిగిన వర్ధంతి సభకు నగర అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ సినీ వినీలాకాశంలో రాణించిన ఎన్టీఆర్ రాజకీయాలలో ప్రవేశించి 9 నెలల కాలంలో అధికారాన్ని చేపట్టారన్నారు. పేదల కోసం అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. రూ.2లకే కిలో బియ్యం, స్థానిక సంస్థలలో బిసిలకు రిజర్వేషన్లు వంటి ప్రజారంజక పథకాలు చేపట్టారన్నారు. ఆయన ఆశయాలను సాధించేందుకు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగించాలని సూచించారు. అనంతరం 10 వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎన్టీఆర్ వర్ధంతి పురస్కరించుకొని నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. రక్తదాన శిబిరంలో సుమారు 150 మంది రక్తదానం చేశారు. వర్ధంతి సభలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఒంగోలు నియోజకవర్గ పరిశీలకులు ఇనుకొండ సుబ్రహ్మణ్యం, వైవి సుబ్బారావు, మంత్రి శ్రీనివాసరావు, కామేపల్లి శ్రీనివాసరావు, దాయినేని ధర్మా, బండారు మదన్, కొఠారి రాము, టి. అనంతమ్మ, టి. అరుణ, పొదిలి శ్రీనివాసరావు, పోలవరపు వెంకట్రామయ్య, నల్లమోతు గంగాధర్ పాల్గొన్నారు.


రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న దామచర్ల జనార్ధన్

ఎన్టీఆర్‌కు ఘన నివాళి

నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి కార్యక్రమం ఒంగోలు మండలం ఉలిచి గ్రామంలో జరిగింది. ఉలిచి గ్రామ టిడిపి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎన్టీఆర్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఒంగోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నలమోతు బాలగంగాధర్, మండవ సుబ్బారావు, చుంచు సింగయ్య, టిడిపి రాష్ట్ర బిసి సాధికార సమితి సభ్యులు పిల్లుట్ల సుధాకర్ రావు, యర్రంనేని వెంకట శేషయ్య, యర్రా అంజయ్య, యర్రంనేని నరసింహారావు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

ఎపిఆర్ఎస్ఎ డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్


ఎపిఆర్ఎస్ఎ డైరీని ఆవిష్కరిస్తున్న కలెక్టర్

ఏపీ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా డైరీని కలెక్టర్ ఏఎస్ దినేశ్‌కుమార్, జిల్లా రెవిన్యూ అధికారి బిసిహెచ్ ఓబులేసు ఆవిష్కరించారు. జిల్లా రెవెన్యూ టేబుల్ క్యాలెండర్‌ను సంయుక్త కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిషోర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎపి రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్‌విఎస్ కష్ణమోహన్, ఏవి రవిశంకర్, దానియేలు, కలెక్టరేట్ అధ్యక్షులు వూతకోలు శ్రీనివాసరావు, సెక్రెటరీ వెంకటేశ్వర రాజు, కాశీ, కె.వెంకటేశ్వరరావు, రజని, ముస్తాక్, రామ్ నారాయణరెడ్డి, అశోక్, ప్రశాంత్, గౌతమి, ప్రియాంక, హరిత, శ్రుతి, జాహ్నవి, గాయత్రి పాల్గొన్నారు.

వ్యాపారుల సమస్యలు పరిష్కరిస్తా: ఆమంచి

ప్రజాశక్తి-పర్చూరు

వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వైసిపి పర్చూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆమంచి కృష్ణమోహన్ పేర్కొన్నారు. పర్చూరు మార్కెట్ కమిటీని ఆమంచి కృష్ణ మోహన్ బుధవారం సందర్శించారు. స్థానిక నాయకులు ఆమంచిని మర్యాదపూర్వకంగా కలిసి స్థానిక వ్యాపారులు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పరిష్కరిస్తానని ఆమంచి హామీ ఇచ్చారు. ఆయన వెంట పర్చూరు మార్కెట్‌యార్డు చైర్మన్ జువ్వా శివరాం ప్రసాద్, కారంచేడు ఎంపిపి నీరుకట్టు వాసుబాబు, పర్చూరు మాజీ ఎంపిపి కోట హరిప్రసాద్, తోకల కృష్ణమోహన్, ఒగ్గిశెట్టి నరశింహం, ఎం శ్రీనివాస్, ఉపసర్పంచ్ గాదె సురేష్, మండల కన్వీనర్ కఠారి అప్పారావు, లంకా శివ, జెట్టి చంద్రం, రాఘవయ్య, వై హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


వ్యాపారులతో మాట్లాడుతున్న ఆమంచి

'ఆధార్ అప్డేషన్' విజయవంతానికి చర్యలు

- నేటి నుంచి ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు
- అధికారులకు కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశం


మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్, వీడియోకాన్ఫరెన్స్‌లో హాజరైన అధికారులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఆధార్ అప్డేషన్ కోసం చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతమయ్యేలా చూడాలని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం ఆయన మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ వివరాలు అప్డేట్ చేసుకోవడానికి ఈనెల 19, 20, 21, 23, 24 తేదీలలో క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకునేలా విస్తత ప్రచారం చేయాలని ఆయన ఆదేశించారు. సచివాలయాల ద్వారా సేవలు అందించడంలో రాష్ట్రంలోనే జిల్లా ప్రథమ స్థానంలో కొనసాగుతోందని, ఇదే స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. స్పందన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని పునరుద్ఘాటించారు. ఉద్యోగులందరూ ఫేస్ యాప్ ద్వారా హాజరు వేసేలా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.

జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరిగేలా ఇంజనీరింగ్ అసిసెంట్లు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ తెలిపారు. చూడచక్కని గ్రామాలు ఆవిష్కతమయ్యేలా జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. జలజీవన్ మిషన్, పాఠశాలల్లో నాడు - నేడు పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. వివాహాల నిరోధానికి పటిష్ట చర్యలు తీసుకోవడంతోపాటు ప్రజలలో అవగాహన పెంచేలా చర్యలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. జగనన్న పాలవెల్లువ, కన్సిస్టెంట్ రిథమ్స్, ఉపాధి హామీ పనులలో పురోగతి ఉండాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డ్వామా పీడీ కె.శీనారెడ్డి, ఆర్.డబ్ల్యు.ఎస్. ఎస్ఈ మర్దన్ అలీ, సిపిఒ డి.వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఎస్ఈ. కొండయ్య, ఇరిగేషన్ ఎస్ఈ. లక్ష్మారెడ్డి, మత్స్య శాఖ జెడి చంద్రశేఖర్ రెడ్డి, మెప్మా పీడీ రవికుమార్, పరిశ్రమల శాఖ జిఎం మధుసూదన్ రెడ్డి, గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా కో-ఆర్డినేటర్ ఉషారాణి పాల్గొన్నారు.

చోరీ కేసుల్లో నిందితుడు అరెస్ట్

ప్రజాశక్తి-మార్కాపురం


వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి కిశోర్‌కుమార్

మార్కాపురం పట్టణంలో ఇటీవల వరస చోరీలకు పాల్పడిన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మార్కాపురం డిఎస్‌పి డాక్టర్ ఎం.కిశోర్‌కుమార్ వివరాలు వెల్లడించారు. ఇటీవల పట్టణ ప్రజలకు కంటిమీద కునుకులేకుండా చేసిన దొంగల ఆట కట్టించేందుకు ప్రత్యేక పోలీసు బృందాలతో గాలింపు చేపట్టినట్లు చెప్పారు. మార్కాపురం పట్టణ ఎస్ఐ శశికుమార్, ఎఎస్ఐ వెంకటేశ్వర్లు, పలువురు పోలీసు సిబ్బంది కలిసి మార్కాపురం పట్టణంలోని కంభం రోడ్డులో గల గుండ్లకమ్మ నది బ్రిడ్జి వద్దకు పోలీసులు చేరుకుగా ఓ వ్యక్తి పారిపోయే ప్రయత్నం చేశారన్నారు. పోలీసులు వెంబడించి పట్టుకున్నారని, తరువాత విచారించగా చోరీలకు పాల్పడిన విషయాలు వెల్లడించారన్నారు. ఆటోతో జీవనం సాగిస్తున్న మీనిగ యోగయ్య అనే వ్యక్తి వ్యసనాలకు బానిస కావడంతో చోరీలకు పాల్పడుతున్నట్లు చెప్పారు. మార్కాపురం మండలంలోని నికరంపల్లి గ్రామంలో నివశిస్తున్నట్లు చెప్పారన్నారు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేధించిన సిబ్బంది ఒక్కొక్కరికి రూ. వెయ్యి నగదును రివార్డుగా డిఎస్‌పి కిశోర్‌కుమార్ అందించారు. నిందితుడు యోగయ్య నుండి బంగారు నల్ల పూసల దండ, బంగారు ఉంగరాలు 5, మూడు జతల కమ్మలు, బంగారు చైను ఒకటి, బంగారు గాజులు చిన్నవి రెండు, బంగారు మాటీలు ఒకజత స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. వీటి విలువ రూ. 5 లక్షలు ఉంటుందని అంచనా. విలేకరుల సమావేశంలో సిఐ ఎం.భీమానాయక్, పట్టణ ఎస్ఐలు శశికుమార్, సువర్ణ పాల్గొన్నారు.